మురి పింఛన్



రౌండప్ 2024

అవసరాలకు సరిపోతుంది



వికలాంగులకు సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.6 వేలకు పెంచడం హర్షించదగ్గ విషయం. వికలాంగులపై ఆయనకున్న ప్రేమ అభిమానాలు వెలకట్టలేనివి. వైసీపీ హయాంలో వచ్చే పింఛను అంతంత మాత్రమే సరిపోయేది. ప్రస్తుతం వస్తున్న రూ.6వేలు పింఛను తనకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. వికలాంగులకు చంద్రబాబు పింఛన్లు పెంచడం హర్షనీయం.

- ప్రసాద్, సుందరయ్యకాలనీ, పోరుమామిళ్ల

మాలాంటి పేదలకు ఎంతో మేలు



పెంచిన పింఛను మొత్తం మాలాంటి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తుంది. చంద్రబాబును మరచిపోలేం. అప్పట్లో 2వేలు ఇచ్చేవారు. ఇప్పుడేమో నాలుగు వేలు. చిన్న కుటుంబాలకు ఇంత కన్నా ఆసరా ఏముంది. చాలా సంతోషంగా ఉంది. పేదలంటే ఈ పాలనలో ఎంతో అభిమానం చూపిస్తున్నారు. ఓట్లకు ముందే పింఛను మొత్తం పెంచి ఇస్తామని మాట ఇచ్చి.. గెలిచాక మాట నిలబెట్టుకున్నారు.

- నక్క సింగరయ్య, చెన్నూరు

రూ.6 వేలు పెన్షన్ ఆనందాన్నిస్తోంది



నాలాంటి వికలాంగుడికి ఇచ్చే రూ.6వేలు పెన్షన్ ఆనందాన్నిస్తుంది. ఏమిచ్చి చంద్రబాబు రుణం తీర్చుకోగలం. నిజంగా అయనది పెద్ద మనసు. లేకపోతే ఇంత మొత్తం పింఛను మాకు వచ్చేది కాదు. నా కుటుంబానికి ఇబ్బంది లేకుండా జరుగుతుంది. గతంలో కొద్దికొద్దిగా పెంచి రూ.4వేలు ఇచ్చేవారు. ఇప్పుడు ఏకంగా రూ.6వేలు ఇస్తుంటే సంతోషంగా ఉంది. ఈ పెన్షన్ నాకు ఆధారమైంది.

- సూర్యనారాయణ, జీవీ సత్రం, మైదుకూరు మండలం

(కడప- ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని రాజకీయ పార్టీలకు 2024 సంవత్సరం మరువలేనిది. అప్పటి అధికార వైసీపీకి ఘోర ఓటమి చేదు జ్ఞాపకాన్ని మిగల్చగా.. గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో కూటమి పార్టీ (164 స్థానాలతో) భారీ విజయంతో టీడీపీ, జనసేన, బీజేపీలకు అంతులేని ఆనందాన్ని ఇచ్చింది. ఇక పార్టీల పరిస్థితి అలా పక్కనపెడితే... కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన సంక్షేమ పథకాల అమలుకు తొలి అడుగులు ఈ ఏడాదిలోనే పడ్డాయి. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా ఇచ్చిన హామీలను కొన్నింటిని చంద్రబాబు సర్కారు అమలు చేసింది. ఇందులో ప్రధానమైనది పింఛన్ల పెంపు. జగన్ తన ఐదేళ్లలో ఏడాదికి రూ.250 చొప్పున వెయ్యి పెంచితే చంద్రబాబు సర్కారు ఇచ్చిన హామీని అమలు చేయడంతో పాటు చెప్పిన మాట ప్రకారం పాత బకాయిలను కలుపుకుని పంపిణీ చేసింది. జీవిత చరమాంకంలో ఉన్న వయోవృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులకు పింఛన్ భారీగా పెంచేసి వారికి చంద్రబాబు సర్కారు భరోసా కల్పించింది. అందుకే ఈ 2024 సంవత్సరం చంద్రబాబు సర్కారు పింఛన్ దారులను మురిపించింది.

జిల్లాలో అన్ని రకాల పింఛన్లు కలుపుకుని 2,67,898 ఉన్నాయి. జగన్ ప్రభుత్వంలో ప్రతి నెలా రూ.79.21 కోట్లు పింఛన్లు పంపిణీ చేసేవారు. అయితే చంద్రబాబు వృద్ధాప్య, వితంతు, చేనేత ఇతర పింఛన్లను రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచారు. వికలాంగులకు, మంచాన పడినవారికి రూ.10వేలకు, కిడ్నీ, డయాబెటిస్ గ్రస్తులకు రూ.15వేలకు పెంచి... వీరందరికీ తమ ప్రభుత్వం అండగా ఉందంటూ చంద్రబాబు ఆర్థిక భరోసా ఇచ్చారు. ఇదిలా ఉంటే జగన్ హయాంలో ప్రతి నెలా నెలకు రూ.79.21 కోట్లు పింఛను పంపిణీ చేస్తే.. చంద్రబాబు హయాంలో రూ.114.19 కోట్లుకు చేరుకుంది. అంటే 34.98 కోట్లు అదనపు లబ్ధి వృద్ధులు, దివ్యాంగులు, కిడ్నీవ్యాధిగ్రస్థులు, చేనేత, మత్స్యకార, డప్పు కళాకారులకు లబ్ధి చేకూరింది.

చంద్రన్న పాలనలో ఆరువేల పింఛను



చంద్రబాబునాయుడు పాలనలో వికలాంగులకు రూ.6వేలు పింఛను అందించడం ఆనందంగా ఉంది. వైసీపీ హయాంలో రూ.3వేలు పింఛను ఇచ్చేవారు. కానీ ఇప్పుడు వస్తున్న రూ.6వేలు తనకు ఎంతో ఉపయోగపడుతుంది. కనీస అవసరాలు తీర్చుకునేందుకు సరిపోతుంది. వికలాంగులకు ఆయన పింఛను రెండింతలు పెంచడం గొప్ప విషయం.

- వెంకటేశ్, గిరికాలనీ, పోరుమామిళ్ల

మాట చెప్పాడు.. ఇస్తున్నాడు



పింఛను రూ.4వేలు ఇస్తాడని అసలు అనుకోలేదు. ఎన్నికలకు ముందే పేదల పరిస్థితిని అర్థం చేసుకుని హామీ ఇచ్చారు. మాలాంటి కుటుంబానికి ఇది పెద్ద భరోసా. ఈ వయసులో ఏ పని చేసుకోలేం. చంద్రన్న ఇస్తున్న ఈ మొత్తం ఇప్పుడున్న పరిస్థితుల్లో మా కుటుంబానికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఆయన మేలు మరిచిపోలేం, జన్మంతా రుణపడి ఉంటాం.

- ఎస్.మహబూబ్‌బాషా, చెన్నూరు

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ వివరాలు

కేటగిరి వారీగా..		జగన్ పాలనలో నెలకు..	చంద్రబాబు హయాంలో..	జగన్ ప్రభుత్వంలో పంపిణీ చేసిన డబ్బు	చంద్రబాబు ప్రభుత్వంలో..	వ్యత్యాసం
ఓఏపీ పింఛన్లు	138975	3000	4000	41.69 కోట్లు	55.59 కోట్లు	13.90 కోట్లు
వితంతు	58867	3000	4000	17.66 కోట్లు	23.55 కోట్లు	5.89 కోట్లు
చేనేత	9582	3000	4000	2.87 కోట్లు	3.83 కోట్లు	0.96 లక్షలు
గీతకార్మికులు	125	3000	4000	0.04	0.05	0.01 లక్ష
మత్స్యకారులు	487	3000	4000	0.15	0.19	0.5
ఒంటరి మహిళ	3863	3000	4000	1.16	1.55	0.39
కులవృత్తిదారులు	1915	3000	4000	0.57	0.77	0.19
ట్రాన్స్‌జెండర్స్	136	3000	4000	0.04	0.85	0.01
హెచ్ఐవీ బాధితులు	1513	3000	4000	0.45	0.61	0.15
డప్పుకళాకారులు	3228	3000	4000	1.00	1.33	0.33
కళాకారులు	111	3000	4000	0.03	0.04	0.01
దివ్యాంగులు	39970	3000	6000	11.99	23.98	11.99
పూర్తిదివ్యాంగులు	760	5000	15000	0.38	1.14	0.76
మంచానికే పరిమితం	207	5000	15000	0.10	0.31	0.21
కిడ్నీ డయాలసిస్	59	5000	10000	0.3	0.6	0.3

7565 మందికి గతంలో మాదిరిగానే ప్రతి నెలా 0.94 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఇవన్నీ జూన్ నెలకు సంబంధించిన పింఛన్లు మాత్రమే

బీఎల్‌వోలకు తీపి కబురు !

- ఒక్కొక్కరికి రూ.12,750 వంతున విడుదల
- 2021 నుంచి చెల్లించని వైసీపీ ప్రభుత్వం 6
- బీఎల్వోలందరికీ లబ్ధి

శభాష్... డాక్టర్ వెంకటరామయ్య

- సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన వైద్యుడు

వివరాలు....6లో



క్రిస్మస్ వేడుకలకు సిద్ధం

కడప కల్చరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవులకు అత్యంత ప్రధానమైన క్రిస్మస్ పండుగ సందర్భంగా కడప నగరంలోని పలు చర్చిలను విద్యుద్దీప కాంతులతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే కరుణామయుడి జన్మదినాన్ని ప్రతి ఇంటిలోనూ క్రైస్తవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఇళ్ల ముందుర స్టార్స్ నిచ్చే శాంతాక్లాజ్ తాతయ్య, వరాలిచ్చే క్రిస్మస్ చెట్లును అలంకరించి.. వేడుకలకు ముస్తాబు చేశారు.



పాతరిమ్స్ పక్కన ఉన్న కడప టౌన్ చర్చిలో..


విజయవంతంగా ముగిసిన గుడ్ గవర్నెన్స్ వీక్

కడప కలెక్టరేట్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): సమర్థవంతమైన పాలన, సేవలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా గుడ్ గవర్నెన్స్ వీక్-2024 విజయవంతంగా నిర్వ హించామని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రశాసన్ గావోన్ కి ఓర్ అనే నినాదంతో గ్రామీణ ప్రజలకు సమర్థంతమైన పాలనన చేరువ చేయడం, అభివృద్ధిని గ్రామీణస్థాయి వరకు తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యంగా పరినాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబరు 19 నుంచి 24 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో గుడ్ గవర్నెన్స్ విజయవంతంగా నిర్వహించామన్నారు.

కేంద్ర మంత్రి పర్యటన వాయిదా

కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈనెల 25వ తేదీ నుంచి 27 వరకు జిల్లాలో పర్యటించాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని డీఆర్వో తెలిపారు.





జగన్...బుజ్జగింపులు

- ఇడుపులపాయలో కడప కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం
- మీరు పార్టీ మారొద్దు.. మిమ్మల్ని బాగా చూసుకుంటాను
- మళ్లీ బిరియాని మాటే రిపీట్
- ఏ సమస్య వచ్చినా అవినాష్‌ను కలవండి
- కేసులు పెట్టినా భయపడొద్దు
- తనదైన స్టైల్‌లో జగన్ ఓదార్పు



కార్పొరేటర్లతో మాట్లాడుతున్న వైఎస్ జగన్

(కడప - ఆంధ్రజ్యోతి): కడపలో వైసీపీ కార్పొరేటర్లు సైకిలెక్కకుండా బుజ్జగించేందుకు నేరుగా మాజీ సీఎం జగన్ రంగంలోకి దిగారు. వైసీపీని వీడిన 8 మంది కార్పొరేటర్లు సైకిలెక్కేశారు. మరో 12 మంది కార్పొరేటర్లు టీడీపీ తీర్థం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. కడపలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, మేయరు సురేష్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా వర్గీయులే కార్పొరేటర్లుగా ఉన్నారు. అయితే ఈ ముగ్గురి మధ్య పొసగదు. జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డికి కొంత మంది సపోర్టు చేయగా, మేయరు సురేశ్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాకు కొంత మంది వర్గీయులుగా ఉన్నారు. టీడీపీ గూటికి సుమారు 20 మంది కార్పొరేటర్లు వెళుతున్నారన్న ప్రచారం జరిగింది. వీళ్లను రెండుసార్లు ఎంపీ అవినాష్‌రెడ్డి బుజ్జగించారు. నేరుగా సమావేశం అయ్యారు. మీ వెంట మేమున్నామంటూ చెప్పినా కార్పొరేటర్లు ఒకేసారి 7మంది చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అంతకు ముందు సిటికేబుల్ సూర్యనారాయణ సైకిలెక్కాడు. అయితే మరోసారి 12 మందికి పైగా టీడీపీలో చేరుతారంటూ అటు వైసీపీ ఇటు టీడీపీ శిబిరం లీకులిస్తూ వచ్చింది. మేయరు సురేశ్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా వల్లనే కార్పొరేటర్లు టీడీపీలోకి చేరుతున్నారని ఆరోపించగా.. వైసీపీ జిల్లా అధ్యక్షుడే వాంటెడ్‌గా కార్పొరేటర్లను టీడీపీలో పంపిస్తున్నారంటూ మేయరు సురేశ్‌బాబు, అంజద్‌బాషా అండ్ కో చెబుతూ వస్తోంది. అయితే అసంతృప్త కార్పొరేటర్లకు ఎంపీ అవినాష్‌రెడ్డి, మేయరు సురేష్‌బాబు, రవీంద్రనాథరెడ్డి బుజ్జగించినా వీరి ముగ్గురి మధ్యనే అపనమ్మకం ఉంది. సొంత జిల్లాలో కార్పొరేటర్లు టీడీపీలోకి వెళితే అది స్టేట్ ఇష్యూ అయి వైసీపీకి డ్యామేజీ అవుతుంది. దీన్ని చక్కబెట్టాల్సిందిగా జగన్ అవినాష్‌కు అప్పజెప్పాడంటారు. అయితే పార్లమెంటు సమావేశాల్లో ఉన్న కారణంగా మరోసారి కార్పొరేటర్లతో ఎంపీ సమావేశం కాలేకపోయారు. ఈ నేపథ్యంలో... కడప కార్పొరేషన్‌లో సోమవారం జరిగిన సమావేశం రసాభాసగా జరగడం, క్రిస్మస్ వేడుకలకు మాజీ సీఎం జగన్ రావడంతో ఎంపీ అవినాష్‌రెడ్డి, మేయరు సురేశ్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా ఆధ్వర్యంలో 36 మంది కార్పొరేటర్లు, కుటుంబ సభ్యులు, కోఆప్షన్‌మెంబర్లు ఇడుపులపాయలో సమావేశమయ్యారు.

అసంతృప్త కార్పొరేటర్లకు నేరుగా జగన్‌ను సమావేశమయ్యారు. మీరు పార్టీ మారొద్దు.. మిమ్మల్ని బాగా చూసుకుంటాను.. నేను కూడా జైలుకు వెళ్లి 16 నెలలు జైలులో ఉన్నా ను.. ఇప్పుడు కూడా ఎన్నో కష్టాలు వస్తాయి.. కేసులు పెడతారు. బెదిరింపులకు దిగుతారు... రాబోవు రోజుల్లో మరింత సీరియస్‌గా ఉంటుంది. మీరు పార్టీలో ఉండండి.. అధికారంలోకి వచ్చాక మీకు బిర్యానీ తినిపిస్తానని జగన్ స్టైల్‌లో చెప్పాడు. దీంతో ఓ కార్పొరేటరు... సార్ 2019లో అధికారంలోకి వస్తే బిర్యాని తినిపిస్తామని చెప్పా రు. తినిపించలేదు అనగా, ఇప్పుడు తప్పకుండా తినిపిస్తానని చెప్పడం జరిగింది. మీరు అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని పట్టించుకోలేదు అంటూ కొందరు కార్పొరేటర్లు అనగా.. ఆ విషయం నా దృష్టికి రాలేదు. ఇక నుంచి మీకు ప్రయార్టీ ఇస్తా.. పార్టీ మారొద్దంటూ కార్పొరేటర్లకు జగన్ చెప్పుకొచ్చాడు. మరో నాలుగున్నరేళ్లు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. మా పదవి సంవత్సరం పైగా ఉంటుంది. జగన్‌తో నేరుగా మాట్లాడే అవకాశం రావడంతో కార్పొరేటర్లు ఇతరులంతా వెళ్లారు. ఏదైనా పార్టీ మారకుంటే ఆర్థికసాయం చేస్తారనే ఆశతో కార్పొరేటర్లు ఉన్నారంటారు. కొంత అమౌంటు కూడా ఇస్తారనే ప్రచారం సాగింది. అయితే జగన్ రొటీన్ మాదిరిగానే అధికారంలోకి వస్తే బిర్యానీ తినిపిస్తాం, నమ్ముకుని ఉండేవారిని కష్టపడండంటూ చెప్పడంతో ఉసూరుమంటూ వచ్చేశారు.

సామాజిక సేవలో క్రైస్తవ మిషనరీలు

- విద్య,వైద్యమే ప్రామాణికంగా సామాజిక సేవలు
- చిరస్మరణీయుడు జాకబ్ చాంబర్లీన్



సీఎస్ఐ బాలికల ఉన్నత పాఠశాల


జాకబ్ చాంబర్లీన్

మదనపల్లె అర్బన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవ మిషనరీలు విద్య, వైద్య, ఆధ్యాత్మికంగా మదనపల్లెకు ఎనలేని సేవలు అందిస్తున్నాయి. ఈ మిషనరీలు ప్రజలకు ఎంతో ఉపయోగమైన పనులు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాయి. మదనపల్లె పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిన ఆద్యుడు అమెరికాకు చెందిన డాక్టర్ జాకబ్ చాంబర్లీన్. అమెరికన్ ఆర్కాట్ మిషనరీ ఆధ్వర్యంలో 1860లో క్రైస్తవ మతం వ్యాప్తికి మదనపల్లెకు వచ్చారు. ఆయన స్వతహాగా వైద్యుడు. ఇందులో భాగంగానే గాంధీ రోడ్డులో 1861లో మిషన్ కాంపౌండ్ నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం జిల్లా ఆస్పత్రి ఉన్న స్థలంలో 1863లో చిన్న వైద్యశాలను ఏర్పాటు చేసి ఎంతోమంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించారు. దీంతో ఈ ప్రాంతంలో ఆయనకు మంచి పేరు ప్రఖ్యాతులు రావడంతో 1865లో తొలి క్రైస్తవ సంఘాన్ని ఏర్పాటు చేశారు. స్థానికంగా ఉన్న మిషన్ కాంపౌండ్‌లో సంఘాలు సమావేశం కావడానికి జ్ఞానోదయ క్షేత్రం ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడే మొదటిసారి క్రైస్తవ సువార్త కూటములు నిర్వహించారు. ఈ క్షేత్రాన్ని ఇప్పుడు పార్కుగా తయారు చేశారు. ఇప్పుడు కూడా క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇక్కడ సమావేశాలు ఏర్పాటు చేస్తారు. 1901లో విద్య, వైద్యంతో పాటు ఆధ్యాత్మికతను జోడిస్తూ జేసీఎం చర్చిని నిర్మించారు.

113 ఏళ్లుగా వైద్య సేవలు

స్థానికంగా గాంధీ రోడ్డులోని ఎంఎల్ఎల్ ఆస్పత్రిని 1911లో క్రైస్తవ మిషనరీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇది గోషా ఆస్పత్రిగా పేరు పొందింది. మిషనరీల ఆధ్వర్యంలో అప్పట్లో అమెరికా నుంచి పలువురు బ్రిటీష్ వారు వచ్చి వైద్యం అందించేవారు. డాక్టర్లు ఇక్కడే నివాసం ఉండి మదనపల్లెలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో వారికి వైద్యసేవలను అందించేవారు. ఎంతో మంది మదనపల్లె పరిసర ప్రాంతాల నుంచి గోషా ఆస్పత్రికి వచ్చి చికిత్సలు చేసుకునేవారు. ఇప్పుడు ఈ ఆస్పత్రి రాయలసీమ మిషనరీ ఆధ్వర్యంలో నడుస్తోంది. కాలానుగుణంగా వైద్య సేవల్లో వెనుకబడింది.

క్షయ నివారణకు ఆరోగ్యవరం మెడికల్ సెంటర్

క్రైస్తవ మిషనరీల ఆధ్వర్యంలోనే ఆరోగ్యవరంలో 1911లో సుమారు 170 ఎకరాల్లో ఆరోగ్యవరం మెడికల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో క్షయ చికిత్సకు కొత్త రకాల మందుల పరిశోధనలకు ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ ఎన్నో సేవలను అందించింది. దీంతో పాటు క్రైస్తవ మత వ్యాప్తి కోసం ఆరోగ్యవరంలో 1935లో సెయింట్ లూక్స్ చర్చిని, 1905లో గుడిసివారిపల్లెలో సెయింట్ పీటర్ చర్చిని నిర్మించారు. ఇవి ప్రస్తుతం రాయలసీమ డయోసిస్ బిషప్ ఆధీనంలో నడుస్తున్నాయి.

> **చాంబర్లిన్ సేవలు అమోఘం**
>
> క్రైస్తవ మత వ్యాప్తి కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలంటే వారు ఆరోగ్యంగా ఉంటూ విద్యను అభ్యసించినవారుగా ఉండాలన్న ఆలోచనలతోనే డాక్టర్ చాంబర్లీన్ సామాజికంగా విద్య, వైద్యం, ఆధ్యాత్మికంగా చేసిన సేవలు చిరస్మరణీయం. ఆ కాలంలో పేదలకు వైద్యం చాలా అవసరం దీనికంటే విద్య ఆవశ్యకతను గుర్తించిన డాక్టర్ చాంబర్లీన్ పాఠశాలను ఏర్పాటు చేసి పేదలకు విద్యను నేర్పేందుకు ఎనలేని సేవలు చేశారు.
>
> - రెవరెండ్ డాక్టర్ సునీల్‌వరకుమార్, డివిజన్ సంఘ కాపరి

విద్యారంగానికి 144 ఏళ్లుగా సేవలు

మదనపల్లె పరసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో జాకబ్ చాంబర్లీన్ విద్యారంగానికి ఎనలేని సేవలు చేశారు. స్థానిక చిత్తూరు బస్టాండ్‌లో 1880లో సీఎస్ఐ బాలికల ఉన్నత పాఠశాలను అందుబాటులోకి తెచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతోమందికి ఉచితంగా విద్యను అందిస్తోంది. అలాగే పట్టణంలోని అవెన్యూ రోడ్డులో 1881లో హోప్ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేశారు. అప్పట్లో అధికంగా పేద విద్యార్థులు ఈ రెండు పాఠశాలల్లో చదువుకున్నారు. చదువుకోవడానికి పుస్తకాల కోసం లైబ్రరీని ఏర్పాటు చేశారు. జాకబ్ చాంబర్లీన్ ఆంగ్ల సాహితీవేత్త. లైబ్రరీ ఏర్పాటుకు ఆయన ఎంతో కృషి చేశారు. లైబ్రరీ ఉండడంతో ఈ ప్రాంతాన్ని ఇప్పటికీ రీడింగ్‌రూమ్ వీధిగా పిలుస్తున్నారు.


ఎంఎల్ఎల్ ఆస్పత్రి



మిషన్ కాంపౌండ్‌లో చాంబర్లీన్ స్థూపం

ముంపు సమస్యను ప్రభుత్వానికి నివేదిస్తాం : జేసీ


సోమశిల వెనుకజలాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ అదితిసింగ్

ఒంటిమిట్ట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : సోమశిల ప్రాజెక్టు కింద ముంపునకు గురయ్యే పెన్నపేరూరు గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తెలిపారు. మంగళవారం పెన్నపేరూరు, తప్పెటవారిపల్లె గ్రామాలను ఆమె సందర్శించారు. ముందుగా ఇబ్రహీంపేటలో ఉన్న రహదారులను పరిశీలించి గ్రామాల్లోకి ఎంతవరకు నీరు వస్తుందన్న అంశంపై సోమశిల ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు.

అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన హద్దులను పరిశీలించారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ జనాభా, ఇతర వివరాలను స్థానిక రెవెన్యూ అధికారులను అడిగి అని తెలుసుకున్నారు. పరిహారం కోసం పేర్లు నమోదు చేశారా అని సోమశిల ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించగా, ఇప్పటివరకు ఎలాంటి నమోదు చేయలేదని సమాధానమిచ్చారు. ఈ సమస్యపై కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని, అనంతరం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఎర్విన్, స్పెషల్ కలెక్టర్ శ్రీనివాసులు, సోమశిల ఎస్ఈలు వెంకటేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, తహసీల్దారు వెంకట రమణమ్మ, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, వీఆర్వో అంజి, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణపై విచారణ

మండలంలోని ఓబులేశుకోనలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములపై జేసీ అదితి సింగ్ విచారణ చేశారు. మండల పరిధిలోని పెన్నపేరూరు రెవెన్యూ పరిధిలో ఉన్న ఓబులేశుకోనలో దాదాపు 120 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారి వివరాలను తెలపాలని తహసీల్దారు రమణమ్మను ప్రశ్నించగా. దాదాపు 10 నుంచి 20 మంది ఆక్రమించారని ఆయన సమాధానమిచ్చారు. సరైన వివరాలు తెలపాలంటూ తహసీల్దారుతోపాటు ఆర్డీవో జాన్‌ఎర్విన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణదారులను రైతులని చెప్పడం ఏమిటని ఆమె ప్రశ్నించారు.

బీఎల్‌వోలకు తీపి కబురు!

- ఒక్కొక్కరికి రూ.12,750 వంతున విడుదల చేసిన ప్రభుత్వం
- 2021 నుంచి చెల్లించని వైసీపీ ప్రభుత్వం
- బీఎల్వోలందరికీ లబ్ధి

కలికిరి, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రానున్న పండుగల వేళ బీఎల్‌వోలకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. రెండేళ్లుగా పేరుకుపోయిన బకాయిలను ఏకమొత్తంగా (డిసెంబరు వరకు) విడుదల చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 1500 మంది బీఎల్‌వోలు (బూత్ లెవెల్ ఆఫీసర్లు) లబ్ధి పొందనున్నారు. ఒక్కో బీఎల్‌వోకు రూ.12,750 అందనున్నాయి. నేరుగా ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో అజమాయిషీలో పనిచేస్తూ ఓటర్ల జాబితాల తయారీ నుంచి ఓటరు స్లిప్పుల పంపిణీ వరకు ఎన్నికల నిర్వహణలోనూ, పోలింగ్ సమయంలోనూ కీలకమైన విధులు నిర్వర్తిస్తున్న బీఎల్‌వోలకు గత ప్రభుత్వం రెండేళ్లకు పైబడి గౌరవ భృతి చెల్లించకుండా తాత్సారం చేసింది. అయినా గత సార్వత్రిక ఎన్నికల వరకు వీరు ఆర్థిక ప్రయోజనాలను పట్టించుకోకుండా బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించడంలో తలమునకలుగా పనిచేశారు. ఎన్నికలు పూర్తయిన తరువాత ఇప్పుడు మళ్లీ ఓటర్ల జాబితాల సవరణ బాధ్యతల్లో కొనసాగుతున్నారు. నాలుగేళ్ల క్రితం వరకూ బూత్ లెవెల్ ఆఫీసర్లుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. అప్పట్లో బీఎల్‌వో బాధ్యతలు నిర్వర్తించినందుకు నెలకు రూ.250 చెల్లించేవారు. అదీ ఏడాదికో, రెండేళ్లకో నిధులు విడుదలయ్యేవి. 2022 జనవరి నుంచి ఈ గౌరవ భృతిని నెలకు రూ.500గా ఎన్నికల కమిషన్ పెంచింది. పేరుకు పెంచారేగానీ 2021 అక్టోబరు నుంచి ఈ గౌరవ భృతి కూడా చెల్లించడం లేదు. సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు బదులుగా సచివాలయ ఉద్యోగులను నియమించారు. ఏళ్ల తరబడి పాతదిగానీ, కొత్తగా పెంచిన గౌరవ భృతి కానీ చెల్లించకపోవడంతో బీఎల్వోలు కూడా వెట్టిచాకిరీ చేస్తున్నామనే నైరాశ్యంతోనే పనిచేస్తూ వచ్చారు. అనూహ్య రీతిలో 2021 నుంచి 2024 డిసెంబరు వరకూ ఉన్న బకాయిలను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది.

మంగళవారం విడుదలైన ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ప్రతి బీఎల్వోకూ 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మూడవ త్రైమాసికానికి (అక్టోబరు, నవంబరు, డిసెంబరు మూడు నెలలకు) నెలకు రూ.250 ప్రకారం రూ.750 చెల్లించాలి. ఆ తరువాత అదే సంవత్సరం నాలుగవ త్రైమాసికం (2022 జనవరి, ఫిబ్రవరి, మార్చి) నుంచి 2023-24 మూడవ త్రైమాసికం వరకు నెలకు రూ.500 ప్రకారం మొత్తం రూ.12,750లు చెల్లించనున్నారు. ఈ మేరకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ మంగళవారం జీవో జారీ చేశారు.

సబ్సిడీతో సోలార్ రూఫ్‌టాప్


సమావేశంలో మాట్లాడుతున్న అన్నమయ్య జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ రమణ

రాయచోటిటౌన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సబ్సిడీతో ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాల ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ రమణ తెలిపారు.

మంగళవారం రాయచోటి పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో జిల్లా విద్యుత్‌శాఖ అధికారులు, నెడ్‌క్యాప్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులకు ప్రభుత్వం సబ్సిడీ రాయితీని మంజూరు చేస్తుందని తెలిపారు. ఇంటిపైకప్పుపైన కనీసం 10 చదరపు మీటర్ల 100 చదరపు అడుగుల స్థలంలో 1 కిలో వాట్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయవచ్చునన్నారు. దీనికోసం వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుని రాయితీ ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు.

జిల్లాలో 43,730 మంది ఎస్సీ వినియోగదారులు, 11,872 మంది ఎస్టీ వినియోగదారులతో కలిపి మొత్తం 55,602 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 10వ తేదీలోపు ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సమావేశంలో విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, నెడ్‌క్యాప్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శభాష్... డాక్టర్ వెంకటరామయ్య

- రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన యువకుడు
- సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన బి.కొత్తకోట వైద్యుడు


సీపీఆర్ చేస్తున్న డాక్టర్ వెంకటరామయ్య


సీపీఆర్‌తో కోలుకుంటున్న విద్యార్థి అనిల్

ములకలచెరువు, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట ప్రభుత్వాస్పత్రి వైద్యుడు డాక్టర్ వెంకటరామయ్య ఓ ప్రాణాన్ని నెలబెట్టారు. రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితికి వెళ్లిన యువకుడిని సీపీఆర్ చేసి కాపాడారు. యువకుడి ప్రాణాలు కాపాడి ఆదర్శంగా నిలిచిన వైద్యుడిని ప్రజలు ప్రశంసించి అభినందనలు తెలుపుతున్నారు. వివరాల్లోకి వెళితే... ములకలచెరువు మండలం కోనేటివారిపల్లెకు చెందిన యువకుడు అనిల్ (22) బీటెక్ చదువుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ద్విచక్రవాహనంలో వెళ్తుండగా ముంబాయి-చెన్నై జాతీయ రహదారిలోని అన్నమయ్య-శ్రీసత్యసాయి జిల్లాల సరిహద్దు సమీపంలో ఉన్న తనకల్లు మండలం చీకటిమానిపల్లె వద్ద మదనపల్లె నుంచి కదిరి వైపు వెళుతున్న లారీ ఢీకొని రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరాడు. ఈ సమయంలో పని నిమిత్తం శ్రీసత్యసాయి జిల్లా కదిరికి ద్విచక్ర వాహనంలో వెళ్లి వస్తున్న బి.కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ వెంకటరామయ్య యువకుడి వద్దకు వచ్చారు. యువకుడు ఊపిరి తీసుకోవడం ఆపేస్తుండడాన్ని గమనించి వెంటనే సీపీఆర్ చేసి ప్రాణం పోశారు. అలాగే 108కు ఫోన్ చేసి చికిత్స నిమిత్తం తనకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం యువకుడి ఆరోగ్యం కుదుటపడుతోంది. డాక్టర్ వెంకటరామయ్య యువకుడి పాలిట దేవుడిగా వచ్చి ప్రాణం పోశారని అక్కడున్న వారు అభినందించారు.

ఎర్రచందనం స్మగ్లర్ అరెస్టు



ఒంటిమిట్ట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్‌ను ఒంటిమిట్ట పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ శివప్రసాద్ తెలిపిన వివరాల మేరకు 2023లో ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో నిందితుడైన బద్వేలుకు చెందిన పెరుగు లక్ష్మీనరసయ్య అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు. మంగళవారం అతడిని అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి, రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

మల్చింగ్ షీట్‌తో బొప్పాయి సాగు..

ఆదాయం బాగు

- భూమిలోని తేమ త్వరగా ఆవిరి కాకుండా చేస్తుంది
- సూక్ష్మజీవులను నశింపజేయడం వంటి లాభాలు

> **మల్చింగ్ షీట్ వస్తూనే సమాచారం ఇస్తాం**
>
> 
>
> మల్చింగ్ షీట్ సబ్సిడీతో వస్తూనే రైతులకు సమాచారం అందిస్తాము. ప్రస్తుతం సబ్సిడీలు వస్తాయని ఆశిస్తున్నాము. రైతులు మల్చింగ్ షీట్‌పై మక్కువ చూపుతున్నారు. చాలామంది రైతులు వీటిని అడుగుతున్నారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపుతాము.
>
> - భాస్కర్, రైల్వేకోడూరు ఉద్యానశాఖాధికారి

> **మొదటిసారి వేశాము**
>
> 
>
> బొప్పాయి సాగుకు మల్చింగ్ షీట్‌ను మొదటిసారి వేశాము. లాభాలు ఉన్నాయని చాలామంది రైతులను ఆదర్శంగా తీసుకుని వేశాము. ఉద్యానశాఖ అధికారులు సూచనలు, సలహాలతో పాటు కొందరు మల్చింగ్ షీట్ వేసిన రైతులను అడిగి ఎలా వేయాలో తెలుసుకుని సాగు చేపట్టాము.
>
> - మన్నూరు తేజ, రైతు, ఓబనపల్లె

రైల్వేకోడూరు, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మల్చింగ్ షీట్‌తో బొప్పాయి సాగును చాలామంది రైతులు చేస్తున్నారు. గతంలో అన్ని ఉద్యాన పంటల మాదిరిగానే సాధారణంగా బొప్పాయిని రైతులు సాగు చేసే వారు. తీవ్ర కలుపు మొక్కలతో రైతులు కూలీలు పెట్టి తొలగించేవారు. కూలీలు దొరకని సమయంలో మినీ ట్రాక్టర్‌తో తొలగించే వారు. ఇది పెద్ద ఖర్చుతో కూడుకున్నదని రైతులు పలు ఇబ్బందులు పడేవారు. అయితే రానురాను వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా రైతులు బొప్పాయి సాగును వినూత్నంగా మల్చింగ్ షీట్‌తో సాగు చేస్తున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో సుమారు 15 వేల హెక్టార్లలో బొప్పాయి సాగును రైతులు చేస్తున్నారు. ఎకరాకు మల్చింగ్ షీట్ 5 రోల్సు పడతాయి. మొదట నేలను బాగా దున్నిన తర్వాత డ్రిప్ పైపులు పరుస్తారు. దానిపై మట్టి బొదెలు వేస్తారు.

మల్చింగ్ షీట్ పరుస్తారు. మల్చింగ్ షీట్‌కు మధ్య, మధ్యలో రంధ్రాలు ఉంటాయి. ఆ రంధ్రాల్లో మొక్కలు నాటుతారు. డ్రిప్ పైపుల ద్వారానే నీరు, ఎరువులు మొక్కలకు అందుతాయి. మల్చింగ్ షీట్ తో కలుపు నివారణ అవుతుంది. భూమిలో తేమ త్వరగా ఆవిరి కాకుండా చేస్తుంది. అదే కాకుండా పంటకు హానికరమైన సూక్ష్మజీవులను నశింపజేస్తుంది. మల్చింగ్ షీట్‌లో పలు రకాలుగా ఉంటాయి. ఇందులో మొదటి రకం ఒక్క రోలు రూ.4 వేలు, రెండో రకం రూ.3 వేలు, మూడో రకం రూ.1300 ఉంటుంది. పొలంలో మొదట డ్రిప్ పైపులు వేసి అనంతరం బోదెలు వేసిన తర్వాతే మొక్కలు నాటాల్సి ఉంటుంది. ఎకరాకు 5 రోల్సు పడతాయి.


రైల్వేకోడూరు మండలంలో మల్చింగ్‌షీట్‌తో సాగవుతున్న బొప్పాయి తోట

లాభాలు కురిపించడమే కాకుండా కలుపు నివారణ తో పాటు తేమ త్వరగా ఆవిరి కాకుండా చేయడం, సూక్ష్మజీవులను నశింపజేయడం వంటివి రైతులకు మేలు చేస్తున్నాయి.

మల్చింగ్ షీట్‌కు డిప్ ఇరిగేషన్ చాలా సౌలభ్యంగా ఉంటుంది. మొక్కలు ఏపుగా పెరగడమే కాకుండా దృఢంగా ఉంటాయి. కాయల దిగుబడి బాగా వస్తుంది. మొక్కలకు అవసరమైన నీటిని మాత్రమే తీసుకుంటుంది. నీటిని పారగట్టడం వల్ల తేమ ఎక్కువగా ఉంటుంది. దీంతో బొప్పాయి మొక్కలకు అనుకూలంగా ఉండదు. కొందరు రైతులు డ్రిప్ ఇరిగేషన్ వైపు మక్కువ చూపిస్తున్నారు. చాలామంది రైతులు డ్రిప్ ఇరిగేషన్ వైపు మొగ్గు చూపాలని ఉద్యాన అధికారులు చెబుతున్నారు. మల్చింగ్ షీట్‌తో బొప్పాయి సాగు చేయడంతో లాభాలు ఉన్నాయని గుర్తించి రైతులు అందరూ ఇలాంటి సాగు చేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీపై మల్చింగ్ షీట్ ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని పలువురు రైతులు కోరుతున్నారు.

> **మల్చింగ్ షీట్‌తో లాభాలు**
>
> 
>
> మల్చింగ్ షీట్‌తో రైతులకు లాభాలు వస్తాయి. డ్రిప్ సౌకర్యంతో చక్కగా మొక్కలు పెరుగుతాయి. దీనివల్ల కాయల దిగుబడి బాగా వస్తుంది. ఇదే మొదటిసారిగా మల్చింగ్ షీట్ వేశాము. ఎరువులు డ్రిప్ ద్వారానే నేరు గా మొక్కలకు అందే విధంగా చేస్తున్నాము. దీంతో మంచి నాణ్యత గల కాయలను వినియోగదారులకు అందించవచ్చు.
>
> - సొల్లేటి నరసింహులు, బొప్పాయి రైతు, ఓబనపల్లె

> **ఇతర రాష్ట్రాల్లో బొప్పాయికి డిమాండ్**
>
> 
>
> ఇతర రాష్ట్రాల్లో బొప్పాయికి మంచి డిమాండ్ ఉంది. దీంతో ఎక్కువగా రైల్వేకోడూరు ప్రాంతంలలోని రైతులు బొప్పాయి పంటను పండిస్తున్నారు. బొప్పాయిలో ఎక్కువగా కలుపు వస్తుంది. దీంతో రైతులు ఎక్కువగా కూలీలకు డబ్బులు వెచ్చించాల్సి వస్తోంది. మల్చింగ్ షీట్‌తో అయితే అనేక లాభాలు ఉన్నాయి. అందువల్ల దీనితోనే సాగు చేపట్టాము.
>
> - కట్టా శివయ్యనాయుడు, బొప్పాయి రైతు, రైల్వేకోడూరు

మిఠాయికి బూజు!

తనిఖీ చేపట్టిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ● ల్యాబ్‌కు శాంపిల్స్



ల్యాబ్‌కు తరలించేందుకు సీజ్ చేసిన మిఠాయి ప్యాకెట్లు

ప్రొద్దుటూరు రూరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు శివారులోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న ఓ షాపింగ్‌మాల్‌లో కొనుగోలు చేసిన మిఠాయి (లాల్‌మైసూర్‌పాక్) ప్యాకెట్ బూజు పట్టిందని కొనుగోలు దారుడు ఆరోపించారు. పాడైన తినుబండారాలను అమ్ముతున్న విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత, రూరల్ పోలీసు స్టేషన్ ఎస్‌ఐ మహమ్మద్‌రఫి షాపింగ్‌మాల్‌లో తనిఖీ చేపట్టారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కడప వాసి శ్రీకాంత్, నరేంద్ర, మరికొందరు ప్రొద్దుటూరుకు వచ్చి షాపింగ్‌మాల్‌లో వస్తువులను కొనుగోలు చేశారు. నిత్యావసర వస్తువులు, పిల్లల అవసరార్థం లాల్‌మైసూర్‌పాక్‌ను కొనుగోలు చేసినట్లు చెప్పారు. స్టోర్ లోపల ప్యాక్‌ను ఓపెన్ చేసేందుకు ప్రయత్నించగా సిబ్బంది అభ్యంతరం చెప్పారని, దీంతో నగదును చెల్లించి బయటకు వచ్చి ప్యాకెట్ ఓపెన్ చేస్తే మిఠాయికి బూజు పట్టి ఉందని ఆరోపించారు. దీనిపై సిబ్బందిని ప్రశ్నించగా మేనేజర్ రావాలి, ఆయన సమాధానం చెబుతారు అంటూ విషయాన్ని దాటవేసి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని వివరించారు. కస్టమర్లకు కనీస మర్యాద ఇవ్వకుండా మాట్లాడారని వాపోయారు. విషయం తెలిసిన ప్రొద్దుటూరు ఇన్‌స్పెక్టర్ హరిత, రూరల్ ఎస్‌ఐ మహమ్మద్‌రఫీ మంగళవారం షాపింగ్‌మాల్‌లో తనిఖీ చేపట్టారు. ఎనిమిది మిఠాయి ప్యాకెట్లను సీజ్ చేసి టెస్టింగ్ నిమిత్తం ల్యాబ్ కు పంపించనున్నట్లు తెలిపారు.

వేడుకగా ఈశ్వరీదేవి గురుపూజోత్సవాలు

రూ.10లక్షలు విరాళం ఇచ్చిన టీడీపీ నేత కానాల మల్లికార్జునరెడ్డి



దాతను సన్మానిస్తున్న మఠం యాజమాన్యం

బ్రహ్మంగారిమఠం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జగన్మాత ఈశ్వరీదేవి అమ్మవారి 235వ ఆరాధన గురుపూజా మహోత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. మూడోరోజు అమ్మవారు సజీవ సమాధి నిష్ఠ వహించిన పవిత్ర దినం కావడంతో ఆలయ ప్రాంగణలో మఠాధిపతి వీరశివకుమార స్వాముల దంపతుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ చేపట్టారు. కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చనలో పాల్గొన్నారు.

మఠం అభివృద్ధికి రూ.10లక్షలు విరాళం

డి.అగ్రహారం టీడీపీ మండల నేత కానాల మల్లికార్జునరెడ్డి ఈశ్వరిదేవి అమ్మవారి మఠం అభివృద్ధికి తన వంతు రూ.10లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, వెల్లటూరు సాంబశివారెడ్డి, రేకలకుంట శివయాదవ్, చిలమల నాగయ్య, చెన్నుపల్లి జయరామిరెడ్డి, పూజా శివాయాదవ్, మస్తాన్‌యాదవ్, గంగరాజుయాదవ్, మేకల సుధాకర్ యాదవ్, మఠాధిపతి సంపత్ కుమార్ తదితర భక్తులు పాల్గొన్నారు.

కరుణామయ పిల్లల ఆశ్రమంలో మినీ క్రిస్మస్



పిల్లలకు దుప్పట్లు, బెడ్‌షీట్లు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న ప్రముఖ జ్యోతిష్య నిపుణుడు సురేష్‌బాబు

కడప కల్చరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కడప నగర తోళ్లగంగనపల్లె వద్దగల మెర్సీ కరుణామయ ఆశ్రమంలో మంగళవారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ జ్యోతిష్య నిపుణుడు ఎం. సురేష్ బాబు హాజరై మాట్లాడారు. మనమం తా క్రీస్తు బాటలో నడవాలన్నారు. పరలోక రాజ్యం చిన్నపిల్లలదే అన్నారు. ప్రతి ఒక్కరూ తమకున్న దానిలో కాసింతైనా అనాథ చిన్న పిల్లలకు దానం ఇవ్వాలన్నారు. అప్పుడే దేవుని అనుగ్రహం లభిస్తుందన్నారు. అనంతరం క్రిస్మస్‌కేక్ కట్‌చేసి చిన్న పిల్లలకు పంపిణీ చేశారు. కొత్త బట్టలు, స్కూల్ బ్యాగులు, బెడ్‌షీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫాదర్స్ విజయరావు, చంద్ర, సుధాకర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం పాలిటెక్నిక్ విద్యార్థుల విజయం



ప్రొద్దుటూరు డీఎస్పీ ద్వారా మెమెంటో అందుకుంటున్న విజేతలు

సింహాద్రిపురం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్(ఐపీఎస్ జీఎం)-2024 ఉమ్మడి కడప జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో సింహాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తాతాజీ తెలిపారు. ప్రొద్దుటూరులో నిర్వహించిన ఐపీఎస్‌జీఎం క్రీడల్లో మా కళాశాల విద్యార్థులు అనేక విభాగాల్లో ప్రతిభ కనపరచి ప్రథమ స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మా విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచి వాలీబాల్ జట్టు విజేతలుగా నిలిచారు. డిస్కస్‌త్రోలో కౌసిక్ కుమార్‌రెడ్డి ప్రథమ స్థానం, 100మీటర్ల రిలేలో వర్ధన్, భరత్, స్టాలిన్, మధుసూదన్ ద్వితీయ స్థానం, 200మీటర్ల పరుగు పందెంలో వర్ధన్ ద్వితీయ స్థానం, 100మీటర్ల పరుగులో వర్ధన్ తృతీయ స్థానం, షాట్‌పుట్, లాంగ్ జంప్‌లో కార్తీక్‌రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలు ప్రొద్దుటూరు డీఎస్పీ భక్తవత్సలం ద్వారా బహుమతు లు అందుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. క్రీడా పోటీల విజేతలను, ప్రిన్సిపాల్ తాతాజీ, అధ్యాపకులు అభినందించారు. క్రీడల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రిన్సిపాల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కర్నూలు ఫారెస్టు సర్కిల్ ప్రతినిధిగా శ్రీపతి ఓబులేసు



కడప క్రైం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల తిరుపతిలో జరిగిన ఏపీ జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ బాడీ ఎన్నికల్లో కడప అటవీ డివిజను నుంచి కర్నూలు సర్కిల్ ప్రతిని ధిగా శ్రీపతి ఓబులేసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ కర్నూలు సర్కిల్‌లోని కడప, ప్రొద్దుటూరు, నంద్యాల, కర్నూలు అటవీ డివిజన్‌లోని ఫారెస్టు సిబ్బంది సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారా నికి కృషి చేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కాలుజారి పడి మహిళ మృతి



సుండుపల్లె, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): గుట్టపై ఉన్న ఆలయానికి వెళుతుండగా కాలు జారి కింద పడడంతో ఓ మహిళ మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి. పెద్దినేని కాలువ పంచాయతీ బెస్తపల్లి వాసి బెస్తల నాగమునెమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మం గళవారం తెల్లవారుజామున ఓబులేసుగుట్టపై ఉన్న ఓబులేశ్వరస్వామి (శివుడు)ని దర్శించుకునేందుకు బయలుదేరింది. మార్గమధ్యలో కా లు జారి కిందపడి అక్కడికక్కడే మరణించింది. ఈ మేరకు కుటుం బ సభ్యులు ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు సుండుపల్లె ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. మృతదేహాన్ని రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు వివరించారు.

శ్రీవారి కల్యాణం

చురుగ్గా ఏర్పాట్లు
నేడు కుంకుమార్చన, నిశ్చితార్థం
రేపు కల్యాణం, గ్రామోత్సవం



అన్నమయ్య విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న గోవిందమాల భక్తులు

కడప ఎన్టీఆర్ సర్కిల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవ నిర్వహణకు కడప మున్సిపల్ స్టేడియంలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. నగరంలోని గోవిందమాల భక్త బృందం సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీవారి భక్తుల సహకారంతో 14ఏళ్లగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 15వ వార్షికోత్సవం పురస్కరించుకుని 25,26వ తేదీల్లో కల్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. నియమ, నిష్ఠలతో దీక్ష పరులైన గోవింద మాల భక్తులు శ్రీవారి ఐక్యతగా పూజలు నిర్వహిస్తూ కల్యాణంలో పాల్గొనాలని భక్తులకు ఆహ్వానం పలుకుతున్నారు. స్వామివారి కల్యాణం విజయవంతం చేసేందుకు ప్రతి కుటుంబం బాధ్యత చేపట్టాలని నిర్వాహకులు కోరారు. మంగళవారం నగరంలోని అన్నమాచార్యుల విగ్రహానికి పూజలు నిర్వహించారు.

నేడు నిశ్చితార్థం

రెండు రోజులు వైభవంగా నిర్వహించనున్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి కల్యాణ క్రతువులో భాగంగా బుధవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు మొదలవుతాయి. 5.30గంటలకు కొలువు అర్చన ప్రారంభమవుతుంది. 7.30కు గోపూజ, 8కి మూల వర్లకు అభిషేకం, వస్త్రాలంకరణ 9.30 గంటలకు నిశ్చితార్థం, 12 గంటలకు తిరుప్పావై, సాయంత్రం 5గంటలకు సువాసినిల చేత సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తారు. ఆసక్తి ఉన్న మహిళలు ఎవరైనా పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తారు. 6.30గంటలకు ఎదురు కోలోత్సవం నిర్వహిస్తారు.

కల్యాణోత్సవం విజయవంతం చేయండి



శ్రీ వారి కల్యాణాన్ని విజయవంతం చేయాలి. కడప నగరంలోని మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న శ్రీవారి కల్యాణంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. గ్రామోత్సవంలో దీప హారతి పట్టేందుకు మహిళలకు అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ కల్యాణోత్సవంలో పాల్గొనడం శుభకరం.

పుల్లారెడ్డి, చైర్మన్ గోవింద మాల భక్త బృందం సేవా సమితి, కడప



శ్రీవారి కల్యాణానికి ముస్తాబవుతున్న వేదిక

రేపు కల్యాణం, గరుడ సేవ

26వ తేదీ గురువారం ఉదయం 9గంటలకు పచ్చటి తోరణాలు, మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణ, అన్నమయ్య సంకీర్తన మధ్య శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. కల్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు గోవింద మాల భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరుగుతుంది. సాయంత్రం గ్రామోత్సవంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారికి గరుడ సేవ నిర్వహించనున్నారు. కోలాటాలు, చెక్కభజనలు, పంచ వాయిద్యాలు, బ్యాండు మేళాలు, బాణసంచా వెలుగుల మధ్య మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమయ్యే గ్రామోత్సవం శంకరాపురం, చిన్నచౌకు, వై జంక్షన్, ఎన్జీఓ కాలనీ, అప్సర సర్కిల్ మీదుగా అన్నమయ్య సర్కిల్ వరకు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

బాధలు భరించలేకే హత్య

కుమారుడి హత్య కేసులో తండ్రి సహా ముగ్గురి అరెస్ట్ ● వివరాలు వెల్లడించిన సీఐ



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసులు

పుంగనూరు, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): కుమారుడి వేధింపులు భరించలేక కన్నతండ్రే బిడ్డను సుపారీ ఇచ్చి హతమార్చిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. సీఐ కథనం మేరకు... అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం కోళ్లబైలు పంచాయతీ దిగువమామిడిగుంపుల పల్లె వాసి గంగులరెడ్డి కుమారుడు సోమశేఖరరెడ్డి(36) చిన్నతనం నుంచి చెడు అలవాట్లకు బానిసై తరచూ గొడవలు పడేవాడు. పదేళ్ల కిందట వివాహం చేయగా సోమశేఖర్‌రెడ్డి పెట్టిన చిత్రహింసలు భరించలేక భార్య, ఐదేళ్ల కుమారుడు బావిలో దూకి చనిపోయారు. దీనిపై మదనపల్లె తాలూకా పోలీసులు సోమశేఖరరెడ్డి, అతడి తండ్రి గంగులరెడ్డిపై కేసు నమోదు చేసి జైలుకు పంపారు. జైలు నుంచి వచ్చాక కూడా సోమశేఖర రెడ్డి మద్యానికి బానిసగా మారి గ్రామంలో అందరితో ఘర్షణ పడేవాడు. తనకు రెండో పెళ్లి చేయాలని తల్లిదండ్రులను తరచూ దుర్భాషలాడుతూ కొట్టేవాడు. ఈ బాధలు భరించలేక గంగులరెడ్డి తన కుమారుడు సోమశేఖరరెడ్డిని చంపేస్తే పీడ విరగడవుతుందని నిర్ణయించుకున్నాడు. పుంగనూరు మండలం చంద్రమాకులపల్లె పంచాయతీ గానుగులగడ్డకు చెందిన ఆటో డ్రైవర్ ఎం. అమరనాథ్, ఎం.రమేష్, ఫణేంద్రనాయక్‌తో మాట్లాడి రూ.35వేలకు బేరం కుదుర్చుకున్నాడు. ఇందులో భాగంగా అమరనాథ్ ఆటోలో సోమశేఖరరెడ్డిని బోయకొండ అటవీప్రాంతానికి తీసుకెళ్లి రాళ్లతో కొట్టి హత్య చేసి గుంతలో పడవేసి మృతదేహం కనిపించకుండా బోదగడ్డితో కప్పారు. ఈ నెల 20 తేదీ అటవీ ప్రాంతంలో ఓ మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఎముకల గూడుగా కన్పించినట్లు పోలీసులకు చంద్రమాకులపల్లె వీఆర్వో శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. పుంగనూరు పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి సోమశేఖరరెడ్డి శవంగా గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేసి సోమవారం రాత్రి హతుడి తండ్రి గంగులరెడ్డి, ఆటో డ్రైవర్ అమరనాథ్, ఎం, రమేశ్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

పాముకాటుతో మహిళ మృతి



గంగమ్మ మృతదేహం

వల్లూరు, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెద్దలేబాక గ్రామంలో పాముకాటుతో మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పెద్దలేబాక వాసి పెండ్లిమర్రి గంగమ్మ(60) సోమవారం ఇంట్లో నేలపై నిద్రిస్తుండగా తెల్లవారుజామున పాము కాటు వేసింది. ఆమె బంధువులు పామును గుర్తించి చంపేశారు. వెంటనే కమలాపురంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

సీఐ డ్రైవర్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు

కొండాపురం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కొండాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో డ్రైవర్‌గా పనిచేస్తున్న రాయుడుపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. చౌటిపల్లె మహిళ తనను సీఐ డ్రైవర్ కొంతకాలంగా ఫోన్‌లో లైంగికంగా వేధిస్తున్నాడని ఎస్పీకి ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భర్త ఓంకార్ కూడా తనను వేధిస్తున్నాడని బాధిత మహిళ ఆరోపించింది. ఈ విషయం ప్రస్తుతం విచారణ జరుగుతున్నట్లు పోలీసులు చెప్పారు. ఈమెపై గతంలో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈమెపై కేసు ప్రస్తుతం విచారణలో ఉందన్నారు. కాగా డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు ఎస్‌ఐ విద్యాసాగర్ తెలిపారు.

పీఈటీ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

మైలవరం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): గురుకుల ఉన్నత పాఠశాలల పీఈటీ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటసావిత్రి తెలిపారు. బీపీఈడీ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

17 ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నాం...

● జేసీ ఎదుట ముంపువాసుల ఆవేదన



చింతువాండ్లపల్లెలో జేసీ ఎదుట ముంపుబాధితుల ఆవేదన

అట్లూరు, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): 17 సంవత్సరాలుగా ముంపు పరిహారం కోసం ఎదురు చూస్తున్నామని జాయింటు కలెక్టరు అదితిసింగ్ ఎదుట ముంపువాసులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమశిల రిజర్వాయరులో ప్రభుత్వం 78 టీఎంసీలు నిల్వ ఉంచాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ముంపు గ్రామాలైన చింతువాండ్లపల్లె, ఆకుతోటపల్లె గ్రామాలను జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎదుట ముంపు వాసులు తమ గోడు వెల్లబోసుకున్నారు. 2007 సంవత్సరంలో మా గ్రామాలను ముంపు గ్రామా లుగా అధికారులు ప్రకటించారని, 78 టీఎంసీలు నిల్వ ఉంచితే మా గ్రామాల్లోకి మూడు అడుగులు సోమశిల వెనుక జలాలు చేరుతాయన్నారు. దీంతో ఊర్లలో పాములు, రకరకాల విషసర్పాలు రావడంతో దాదాపు ముగ్గురు నలుగురు కూడా గతంలో చనిపోయారన్నారు. చింతవాండ్లపల్లెకు 158 ఇళ్లకు, ఆకుతోటపల్లె 400 గృహా లకు పరిహారం చెల్లించాలని ఆమె ముంగిట వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో మార్లు ముంపుజలాలు గ్రామాల్లో చేరినా అధికారులు పరిశీ లించి వెళ్లారు తప్ప న్యాయం చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకుని మాకు పరిహారం అందేలా చూడాలన్నారు. ఇందుకు జేసి స్పందించి పైఅధికారులకు నివేదికలు అందజేస్తామని తెలిపారు. సోమశిల ప్రాజెక్టు ఎస్‌ఈ వెంకటరావిరెడ్డి, ఈఈ రమణారెడ్డి, స్పెషల్ కలెక్టరు శ్రీనివాసులు, బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, అట్లూరు తహసీల్దారు సుబ్బలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఉద్రిక్తతల నడుమ సమావేశం

ఇద్దరు టీడీపీ నేతలకు గాయాలు ● వైసీపీ నేతపై కేసునమోదు ● పోలీసుల వైఫల్యమే కారణం : టీడీపీ శ్రేణులు



బారికేడ్లను తోసుకువెళ్తున్న వైసీపీ నేతల వాహనాలు

పెద్దతిప్పసముద్రం డిసెంబరు 24 (ఆంధ్ర జ్యోతి): పీటీఎంలో మంగళవారం మండల సమావేశం ఉద్రిక్తతల నడుమ కొన సాగింది. కోర్టు ఆదేశాలతో సమావేశం చేసుకోవాలని ఆదేశించడంతో మంగళవారం ఉదయం వైసీపీ నేతలు పక్కా పథకం ప్రకారం తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి జనాన్ని పీటీఎంకు పిలిపించుకుని మండల సమావేశం జరిగే సమావేశ ప్రదేశానికి ఒక్క సారిగా దూసుకొచ్చారు. వైసీ పీ శ్రేణులను నిలువరించే క్రమంలో ఇద్దరు టీడీపీ నేతలకు గాయాలయ్యాయి. ఉదయం నుంచే పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి సమావేశానికి హాజరయ్యే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరిశీలించారు. వైసీపీ నేతలు కోర్టు అనుమతులతో మండల సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అత్యుత్సాహం ప్రదర్శించారు. వైసీపీ నేతల పథకం ప్రకారం ఉదయం నుంచే సమావేశ మం దిరానికి కూతవేటు దూరంలో ఓ ప్రైవేటు భవనంలో మాటు వేసి సమావేశం నిర్వహించే సమయానికి బారికేడ్లను తోసుకుంటూ వారి వాహనాల్లో లోపలికి చొచ్చుకు పోయారు. టీడీపీ నేతలు వారిని నిలువరించాలని ప్రయత్నం చేయగా పోలీసులు, వైసీపీ నేతలు, టీడీపీ నేతల నడుమ తోపులాట జరిగింది. దీంతో ఇద్దరు టీడీపీ నేతలకు గాయాలయ్యాయి. వైసీపీ నేతలు ఎట్టకేలకు మండల సమావేశానికి చేరుకుని వైసీపీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో కలిసి సమావేశాన్ని నామమాత్రంగా నిర్వహించి చేతులు దులిపేసుకున్నారు. ఎంపీపీ మహమూద్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించినట్లు అధికారులు కొద్ది మంది మాత్రమే హాజరవడంతో హాజరైన సభ్యులతో సంతకాలు చేయించి మమ అనిపించారు. అనంతరం వైసీపీ శ్రేణుల వాహనాల తాకిడితో గాయపడిన టీడీపీ నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వైసీపీ నేతలు పథకం ప్రకారం ప్రజా ప్రతినిధులు కాని వారు పీటీఎంలో అల్లర్లు సృష్టించారని తమపై కావాలనే వాహనాలతో దాడి చేశారని ఆరోపించారు. వైసీపీ నేతల అరాచకాలు ఇంకెన్నాళ్లని ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లుగా వైసీపీ నేతలు దాడి చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారన్నారు. పోలీసుల వైఫల్యంతోనే ఇదంతా జరిగిందంటూ టీడీపీ నేతలు ఆరోపించారు. టీడీపీ నేత రాపూరివాండ్లపల్లె గ్రామం కొత్తప ల్లెకు చెందిన పప్పు రాజారెడ్డి ఫిర్యాదుపై వైసీపీకి చెందిన తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి పీఏగా పని చేసిన ప్రవీణ్ కుమార్‌రెడ్డి అలియాస్ పాపిరెడ్డి ఇతను అంగళ్లు అల్లర్ల కేసులో టీడీపీ నేతలకు ప్యాంట్ జిప్పు ఇప్పి చూపించిన వ్యక్తి ఇతను తమ అనుచరులతో వచ్చి అల్లర్లు సృష్టించి టీడీపీ నేతలను పథకం ప్రకారమే తన అనుచరులతో బారికేడ్లను వాహనాలతో తోసుకుంటూ వెళ్లారన్నారు. సమావేశాన్ని ముగించిన అనంతరం వైసీపీ శ్రేణులు బయటి వ్యక్తులు అంతా రావడంతో భారీగా నినాదాలతో వెళుతున్నా పోలీసులు వారిని నిలవరించకుం డా మిన్నకుండి పోయారని టీడీపీ నేతలు ఆరోపించారు. గాయ పడిన ఇద్దరిలో పీటీఎంకు చెందిన పాలగిరి రామాంజులు, మరొకరు రాపూరివాండ్లపల్లె పంచాయతీ కొత్తపల్లెకు చెందిన పప్పు రాజారెడ్డి గాయపడిన వారిని తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ నేత దాసిరిపల్లె జయచంద్రారెడ్డి పీటీఎంకు చేరుకుని వారిని పరామర్శించి ప్రమాదానికి కారణమైన వైసీపీ నేతలపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు.



10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్: 90105 01122.
Ajc-224658

CHANGE OF SURNAME
Thaluru Penchalaiah s/o Thaluru Subbarayaudu, D.no: 4/34, U.Venkatampalli, Ramasamudram, Pullampeta (M), Annamayya District - 516107, do here change name to Taluri Penchalaiah (new name). Hence forth then now I may be called as Taluri Penchalaiah.
AJC-000

UTI MUTUAL FUND
ప్రియమైన స్నేహితులకు ఒక మంచి EQUITY పథకము మన ముందుకు వస్తున్నది. చిన్నారుల భవిష్యత్ దృష్ట్యా, వివాహాది శుభకార్యములకు, మంచి గృహము నిర్మించుటకు మరియు ఇతర అవసరములకు సామర్థ్యాన్ని బట్టి పథకము యొక్క ROM OD చదివి సలహా తీసుకొని పాన్, ఆధార్, ఫోటో, చెక్‌తో సంప్రదించి పెట్టుబడి పెడదాం AVS Chandra Reddy, M.Sc., M.Ed., AMFI, MFD, Kadapa, 98660 99827
Ajc-224575

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రదించు 7382114647
AJA- 224853

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

లోక రక్షకుడు యేసు ప్రభువు




కడప కలెక్టరేట్‌లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ మాధవి.. వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న ఆర్డీఓ జాన్ ఇర్విన్

కడప కలెక్టరేట్, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): లోక రక్షకుడు యేసు ప్రభువు అని, సర్వమాన వాళిని సన్మార్గంలో నడిపించేందుకు ఆయన దివి నుంచి భువికి దిగివచ్చారని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ సెమీక్రిస్మస్ వేడుకలను తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ప్రజల్లో శాంతి, ప్రేమ, దయాగుణం నింపడానికి యేసుప్రభువు జన్మించారన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దయామయుడు యేసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్, క్రైస్తవ మత పెద్దలు శ్యామ్యూల్, విజయభాస్కర్, ప్రభుదాస్, జాన్ మహేష్, టీడీపీ ఎస్టీ సెల్ నాయకులు, రమేష్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

యేసుక్రీస్తు మార్గంలో నడవాలి: ఆర్డీఓ

లోక రక్షకుడు యేసుక్రీస్తు సూచించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజరు అరుణ కుమార్‌తో కలిసి కడప అమ్మఒడి అనాథ విద్యార్థులచే అల్పాహారం అందించారు. అలాగే బృంద, పద్మావతి వృద్ధాశ్రమాల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.

క్రిస్మస్ వేడుకకు ముస్తాబైన చర్చిలు

పులివెందుల టౌన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): లోక రక్షకుడు యేసుక్రీస్తు పుట్టిన రోజు అయిన క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు చర్చిలన్నీ ముస్తాబయ్యాయి. కరుణామయుడిని స్వాగతిస్తూ ఇళ్లు, చర్చిల ముంగిట ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యుద్దీప కాంతులు కనువిందు చేస్తున్నాయి. క్రిస్మస్ స్టార్ ఉన్న ప్రతి ఇంటికీ క్రీస్తు దీవెన ఉంటుందని క్రైస్తవులు విశ్వసిస్తారు. యేసుక్రీస్తు జననం లోకానికి వెలుగు అని, సర్వలోకరక్షకుడు యేసు అని పిలుస్తారు. క్రీస్తు జన్మదినం సర్వమానవాళికి ఎంతో సంతోషకరమన్నారు. ఈ చర్చికి నేడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో...

వేంపల్లె, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): క్రీస్తు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి అన్నారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఎస్సీ సెల్ నాయకుడు ఈశ్వరయ్య, యుగంధర్ సమక్షంలో వేడుకలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మునిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, రైతు విభాగ రాష్ట్ర నాయకులు జగన్నాథరెడ్డి, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, యువనాయకులు రజనీకాంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్యం

వేంపల్లె చైతన్య హైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శాంతాక్లాజ్ వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ముస్తాబైన చర్చిలు

చెన్నూరు, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ వేడుకలకు చెన్నూరు హైవే రహదారిలోని ఆర్సీఎం, కొత్తగాంధీనగర్‌లో చర్చిలు కనువిందు చేస్తున్నాయి. కొండపేట, ముండ్లపల్లె, గుర్రంపాడు దళితవాడ, రామనపల్లె, శేషయ్యగారిపల్లె, కనుపర్తి చర్చిలు ముస్తాబయ్యాయి.

సాయిబాబా పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ ఎంవీ శ్రీదేవి, సాయిబాబా విద్యా సంస్థల వైస్‌ఛైర్మన్ సాయిసుధీర్‌కుమార్ రెడ్డి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కడపలోని అక్కాయపల్లె సాయిబాబా పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ యేసుక్రీస్తు కరుణామయుడు, దయామయుడుగా అందరి ఆరాధనలు అందుకుంటున్నారన్నారు. 46వ డివిజన్ కార్పొరేటర్ ఎంవీ శ్రీదేవి క్రిస్మస్ పండుగ ఔన్నత్యాన్ని వివరించారు. చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలో సందర్శకులను అలరించారు. సాయిబాబా విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ ఎంవీ సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో...



చిన్నారులతో కేక్ కట్ చేస్తున్న కరస్పాండెంట్ హరికృష్ణ

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కడప నగరం అక్కాయపల్లె వికాస్ హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ క్రీస్తు గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వేంపల్లె చైతన్య హైస్కూల్లో శాంతాక్లాజ్ వేషధారణలో చిన్నారులు

రామాలయంలో ప్రత్యేక పూజలు

వేంపల్లె, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ జరిగి 41 రోజులు పూర్తైన సందర్భంగా మంగళవారం ఉదయం నుంచి అభిషేక పూజలు నిర్వహించారు. సీతారాములను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

కడప(వినాయకనగర్), డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ నాయకులు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు అంకన్న, జగదీశ్వర్‌రెడ్డి, ప్రవీణ్, షామీర్, ముబారక్‌బాషా పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు పోరాటం ఆగదు : వైసీపీ

కడప ఎర్రముక్కపల్లె, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు వైసీపీ పోరాటం కొనసాగుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథరెడ్డి హెచ్చరించారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రజలను నమ్మబలికి ఇపుడు చార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపుతోందన్నారు. అనంతరం వారు ఈనెల 27వ తేదీన చేపట్టనున్న విద్యుత్ చార్జీల పోరుబాటకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.

PUBLIC NOTICE

Under the Instructions of my client M/s. Shriram Finance Ltd, Kadapa Branch - II, Kadapa City and District, issues the following notice to the general public. My client **Sri Machireddy Arun Deepak Reddy** S/o. Machireddy Venkata Subba Reddy, R/o. D.No.13/349-14, Near Chaitanya School, Vempalle Village, Post and Mandalam, Y.S.R. Kadapa District by mortgaging the below mentioned schedule property as security by way of Registered mortgage and as such if anyone has any claims, objections, charges or mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice. Otherwise matter objections will not bind on my client in this regard. **B. Declaration of Property/Properties:** 1. Sy. No : 236-1, 236-2 and 236-3 of Thangedupalle Village Fields. (L.P.No.645) 2) D.No. not yet allotted 3. Plot Number C10, 4. Extent : 337.1/2 sq. yards out of 650 Sq. yards, 5. Location YSR Kadapa District, Kadapa D.R.A, Vempalle Sub District, Veerapunayunipalle Mandalam, Thangedupalle Village Panchayathi board, Thangedupalle village fields (LP.No.645), Sy.No's: 236-1, 236-2 and 236-3, Plot No.C10 in an extent of 650 sq yards out of this 337.1/2 Sq. yards, 6. **Boundaries :** East : 30 feet of rastha, West : Compound Wall, North : Site In Plot No.C9, South : Remaining Site of the donor in Plot No.C10

Yours faithfully
SHIAK KHAJA MOHIDDIN
M.A. M.Phil. BL., Advocate & Notary

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Ltd, Kadapa Branch - II, Kadapa City and District, issues the following notice to the general public. My client **Smt. Kadiri Kalpana** W/o K. Siva Kumar, R/o. D.No.6/1101-1, Bharathi Bar Street, Chinnachowk Iaka, Kadapa City and Dt. by mortgaging the below mentioned schedule property as security by way of Registered mortgage and as such if anyone has any claims, objections, charges or mortgages, Sale agreements, court attachments, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice. Otherwise matter objections will not bind on my client in this regard. B. Description of Property / Properties : ITEM No 1.Sy.No. Circar Punj D.No.25/B of Chinnachowk village fields, 2. D.No : Residential House (as per property tax receipt), 3. Plot Number : -, 4. Extent : AC 0.12 cents or 580.8 sq links out of Ac.0.48 cents, 5. Location Kadapa District, Kadapa Urban Sub Dt, Kadapa Municipal Corporation Area, Chinnachowk, 2nd ward, Corporation ward No.37, near to the interior part on the Northern side of Chalamareddypalle road, Chinnachowk Village fields. 6. Boundaries : East : Land of Jayarami Reddy, West : K.C. Canal, North : Land of others, South : Property of K.Siva Kumar and Ravi Kumar
B. Description of Property / Properties : ITEM No 2. 1. Sy. N. Circar Punj D.No 25/B of Chinnachowk Village fields 2. D.No : Residential House (as per the property tax receipt)3. Plot Number -, 4. Extent Ac.0.12 cents or 580.8 sq links out of Ac.0.48 cents, 5. Location Kadapa Dt, Kadapa Urban Sub Dt, Kadapa Municipal Corporation Area, Chinnachowk, 2nd ward, Corporation ward No.37, near to the interior part on the Northern side of Chalamareddypalle road, Chinnachowk village fields. 6. Boundaries : East : Land of Jayarami Reddy, West : K.C. Canal, North : Land of others, South : Property of K.Siva Kumar and Ravi Kumar

Yours faithfully
SHIAK KHAJA MOHIDDIN
M.A. M.Phil. BL., Advocate & Notary

In the Court of the Hon'ble Principal Senior Civil Judge, Kadapa.
I.P. No. 73/2024

Levaka Chandra Sekhar Reddy S/o Late Yella Reddy, Age 37 years, Hindu Daily Wage lagbour R/o D.No. 1/1299, Maruthi Nagar, Kadapa City Now he is residing at Rented H. No. 45/152, Balaji Nagar, Kadapa City.
- Petitioner/Debtor

V/s

1. Ambavaram Sahadeva Reddy S/o Lakshminath Reddy, Aged 58 years, Hindu, Cultivation R/o D.No. 24/79, Patha Kadapa, Kadapa City, 2) Veeraballi Nagasekhar Reddy S/o Ramu Reddy, Hindu aged about 58 years, Business D.No. 1/36, Devalampalli, Suddhamalla Village, Ramapuram Mandal, Annamayya Dist., 3) Damireddy Rajasekhar Reddy S/o Krishna Reddy, Hindu, Aged about 48 years, Business, D.No. 10/42, Buddaguntapalli Village, Lakkireddypalli Mandal, Annamayya Dist. 4) L. Yella Reddy S/o Yella Reddy, Hindu Aged about 55 years, Business Flat No. 105, Railway Station Road, Maruthi Nagar, Kadapa City and District, 5) Mummadi Reddy Siva Sankar Reddy S/o Sahadeva Reddy, Hindu Aged about 35 years, Business, D.No. 3/146, Obul Reddy Garipalli, Suddamalla Gramam, Ramapuram Mandal, Annamayya District.
- Respondents / Creditors

Notice to Respondents/Creditors

Whereas the Petitioner/Debtor have instituted the above I.P. Petition against you in respect of adjudge the Petitioner/Debtor as Insolvent and as per the order of the Hon'ble Court the present notice is issued to you by way of publication. The above matter is posted for your appearance and objections if any on 06-01-2025. So please take notice that you are hereby called upon to appear before the Hon'ble Court at 10.30 a.m. on 06-01-2025 eithers in person or through advocate and submit objections if any or otherwise the matter will be decided exparte.

By Order of the Court
P.RAMPRASAD REDDY, M. GANGA SEKHAR
Advocates for Petitioner/Debtor, Kadapa

వైవీయూలో ప్రతిభావంతులకు బంగారు పతకం



వీసీ కృష్ణారెడ్డికి చెక్కును అందిస్తున్న కేతు విశ్వనాథరెడ్డి సతీమణి కేతు పద్మావతి, కుమారుడు శశికాంత్

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): సుప్రసిద్ధ కథా రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి పేరిట యోగివేమన విశ్వవిద్యాలయంలో ప్రతిభావంతులకు బంగారు పతకాలు ఇవ్వనున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి స్మారక బంగారు పతకం పేరిట పోస్టుగ్రాడ్యుయేషన్ తెలుగు శాఖలో ప్రతిభ చూపిన విద్యార్థికి బంగారు పతకం, నగదు బహుమతి ఇవ్వాలని ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి సతీమణి కేతు పద్మావతి, కుమారుడు కేతు శశికాంత్, కుమార్తెలు కె.మాధవి, కె.శిరీష కోరారు. మంగళవారం కడప నగరం సింగపూర్ టౌన్‌షిప్‌లోని కేతు విశ్వనాథరెడ్డి నివాసంలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డిని, తెలుగు శాఖ అధిపతి ఆచార్య ఎం.ఎం.వినోదినిని ఆహ్వానించి చర్చించారు. అనంతరం రూ.2.50లక్షల చెక్కును అచార్య కేతు విశ్వనాథరెడ్డి సతీమణి కేతు పద్మావతి, కుమారుడు శశికాంత్‌లు వైవీయూ వీసీకి అందించారు. ఈ సందర్భంగా ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేతు విశ్వనాథరెడ్డి కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. తెలుగు భాషను సజీవంగా నిలపాలన్న తపన గల విశ్వనాథరెడ్డి చిరస్మరణీయుడన్నారు. ఈ నిర్ణయం వల్ల వైవీయూలో తెలుగు శాఖ విద్యార్థులు పోటీతత్వంతో చదువులు సాగించి ప్రతిభావంతులుగా తయారవుతారని ఆకాంక్షించారు. ప్రతి కాన్వకేషన్‌లో ప్రతిభావంతులకు బంగారు పతకంతో పాటు, ప్రోత్సాహకంగా రూ.10వేల నగదు బహుమతిని అందజేస్తామన్నారు. ఆచార్య కేతు గత ఏడాది మే మాసంలో మృతిచెందిన నేపథ్యంలో ఈ పతకం ఏర్పాటు చేశారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు తెలుగు శాఖ అధిపతి ఆచార్య ఎం.ఎం.వినోదిని కృతజ్ఞతలు తెలిపారు.

ప్రసాద్ కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయం



ప్రసాద్ కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న హరిప్రసాద్

కడప ఎర్రముక్కపల్లె, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పోరుమామిళ్లకు చెందిన బలిజ నాయకుడు రాళ్లపల్లె ప్రసాద్ కుటుంబానికి టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి.హరిప్రసాద్ రూ.50వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఆదివారం మేడ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కాపు బలిజ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశంకు పోరుమామిళ్లకు చెందిన బలిజ నాయకుడు రాళ్లపల్లె ప్రసాద్ సభలో అనారోగ్యంతో అస్వస్థతకు గురయ్యారు. అతనిని వెంటనే రిమ్స్‌కు తరలించడం జరిగింది. మెరుగైన చికిత్స కోస తిరుపతికి తీసుకెళ్లిన తర్వాత అతను మృతిచెందారు. మంగళవారం జరిగిన అంత్యక్రియలకు హరిప్రసాద్‌తో పాటు బండి బాబు, కడప జిల్లా బలిజ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ గంధం ప్రసాద్, టిప్పర్ బాబు, కొకుల రాంబాబు, లకిడి విజయభాస్కర్, బద్వేల్ బలిజ సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్యలు హాజరయ్యారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతు సాయంగా హరిప్రసాద్ రూ.50వేలు అందించారు. పిల్లలకు ఆర్థిక సహాయం చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

ధ్యానంతో ప్రయోజనాలు మెండు

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మన మనస్సు ఆందోళన నుంచి విముక్తి పొందేలా ప్రశాంతత, శాంతి ధ్యానం వల్ల కలుగుతుందని దివ్య బాబాజీ సుమమ్మా క్రియా యోగా ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ అల్లూరి ఉమాదేవి, ప్రతినిధి మాదురి లక్ష్మి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో కుల సచివులు ఆచార్య పి.పద్మ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

భూసార పరీక్ష గురించి తెలుసుకోవాలి

కమలాపురం రూరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): భూసార పరీక్ష పై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి సరస్వతి అన్నారు. మంగళవారం కమలాపురం 3, 4 సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ సరస్వతి మాట్లాడుతూ మినుము, శనగ పంటల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించామన్నారు.

సదస్సుల్లో సమస్యలకు పరిష్కారం

చెన్నూరు, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దారు సరస్వతి అన్నారు. మండలంలోని రుద్రభారతిపేటలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో తహసీల్దారుకు పలువురు రైతులు అర్జీలు సమర్పించారు. అనంతరం తహసీల్దారు రైతులతో మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు పరిష్కరించువాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకటరమణ, మండల సర్వేయరు సోమశేఖర్, ఆర్ఐ కౌశిక్, వీఆర్వో సాదిక్‌బాషా, రైతులు పాల్గొన్నారు.

'పేరు కోసమే టిడ్కో ఇళ్ల రద్దు'

పులివెందుల టౌన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పులివెందుల- జమ్మలమడుగు కదిరి రోడ్డులో టీడీపీ ప్రభుత్వ పాలనలో 1848 మందికి టిడ్కో ఇళ్లను మంజూరు చేయగా గత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాటిని రద్దు చేయించారని టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం టిడ్కో ఇళ్లను మంజూరు చేసిన ప్రదేశం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేవలం కాలనీకి తన పేరు పెట్టుకోవాలనే స్వార్థంతోనే ఇళ్లను రద్దు చేశారన్నారు.

నాటుసారా.. మత్తు పదార్థాలు ప్రాణాంతకం



మాట్లాడుతున్న కడప ఎక్సైజ్ సీఐ క్రిష్ణకుమార్

కడప క్రైం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నాటుసారా, మత్తు పదార్థాలు సేవించడం ప్రాణాంతకమని, వ్యసనాలకు దూరంగా ఉంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని కడప ఎక్సైజ్ సీఐ క్రిష్ణకుమార్ సూచించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ సూచనల మేరకు సీకేదిన్నె మండలం గుర్రంగుంపు తాండాలో మంగళవారం నవోదయం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా జోలికి వెళ్లకూడదని, ఎక్కడైనా సారా తయారు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే తమకు అందించాలని కోరారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా కుటుంబంతో సంతోషంగా ఉండాలన్నారు. అలాగే పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. నాటుసారా, మత్తు పదార్థాల వాడకం, అమ్మకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు నరసింహారావు, సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

● కడప వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ



వాహనాల తనిఖీలో భాగంగా జాగ్రత్తలు చెబుతున్న వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ

కడప క్రైం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రతి ద్విచక్ర వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కడప వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ తెలిపారు. కడప నగరం రాజీవ్‌మార్గ్ వద్ద మంగళవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. త్రిబుల్ డ్రైవింగ్ సెల్‌ఫోను డ్రైవింగ్‌లను గుర్తించారు. అలాగే ఆర్సీ లైసెన్సు ఇన్సురెన్స్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. హెల్మెట్ ధరించని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

కడప టూటౌన్ పోలీసుస్టేషన్ ఆకస్మిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న కడప డీఎస్పీ

కడప క్రైం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కడప నగరం టూటౌన్ పోలీసుస్టేషన్‌ను మంగళవారం కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. రౌడీషీటర్ల కేడీలు అనుమానితుల రికార్డుల్లో పరిశీలించి ప్రస్తుత వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగు కేసులు, పోక్సో యాక్టుపై నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఆవరణమంతా తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉండడంతో సంతృప్తి చెందారు. పెండింగు కేసులు, చార్జీషీట్ కేసుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాత్రుల్లో బయట తిరుగుతుంటారని, వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. గంజాయి విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాత్రివేళ గస్తీ ముమ్మరంగా చేయాలన్నారు. నగరంలో పోలీసు 30 యాక్టు అమల్లో ఉందని అనుమతులు లేకుండా ఎవరు సభలు నిర్వహించిన ర్యాలీ నిర్వహించిన ఉపేక్షించకుండా కేసు నమోదు చేయాలని ఆదేశించారు. రానున్న డిసెంబరు 31న రాత్రి ఎక్కడా అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. మద్యం తాగి బండ్లు నడపరాదని బండ్లు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున, ఎస్ఐ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రారంభోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
ప్రమాణస్వీకారం
వివాహ మహోత్సవం
ఉద్యోగ విరమణ
విదేశీయానం
స్వదేశాగమనం

ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి, అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందు బాటులో ఉన్నారు సంప్రదించండి.

పొలిటికల్ యాడ్స్
షష్టిపూర్తి మహోత్సవం
సినిమా యాడ్స్
శ్రద్ధాంజలి
లీగల్ యాడ్స్
ప్రభుత్వ ప్రకటనలు
క్లాసిఫైడ్స్

యూనిట్ కార్యాలయం
సర్వే నెం. 137 & 138/3, చిన్నమాచుపల్లె చెన్నూరు మండలం, కడప.
Cell: 9985411183, 9985411193, 9985411189.

ప్రాంతీయ కార్యాలయాలు :
కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134
కమలాపురం : 9985411183 ప్రొద్దుటూరు : 9985921354, పులివెందుల : 9985411183
జమ్మలమడుగు : 9985401296 మైదుకూరు : 7989603861 రాజంపేట : 9985411193
రాయచోటి: 9985411193 బద్వేలు : 9985921375 కోడూరు : 9985411193

'రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం'



సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్‌పాండే

కడప మారుతీనగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పేద వర్గాల ప్రజలను ఏకం చేసి ఎంచుకున్న మార్గం వైపు ముందుకు సాగుతామని హిందుస్థాన్ ఆవాం మోర్చా (హెచ్ఏఎం) పార్టీ చీఫ్ సెక్రటరీ రాజేష్‌పాండే ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక నబీకోట కింగ్‌ప్యాలెస్ ఫంక్షన్ హాలులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మిగతా అన్ని పార్టీలతో సమానంగా రాజకీయ వర్గాల్లో అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, అందాలన్నదే తమ ధ్యేయమన్నారు. పార్టీ విధానాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల, గ్రామాలలోకి తీసుకెళ్లేలా పేద ప్రజలను ఏకతాటిపైకి తీసుకొస్తామన్నారు. అనంతరం పార్టీ రాష్ట్రనూతన అధ్యక్షుడిగా దాసరి సువర్ణరాజును, చీఫ్ సెక్రటరీగా ఎస్.మహ్మద్ రఫీని, కడప జిల్లా అధ్యక్షుడిగా అస్గర్‌అలీని నియమించారు.


విజయదుర్గమ్మ సన్నిధిలో రాహుకాల పూజలు




విజయదుర్గాదేవి ఆలయంలో రాహుకాల పూజలు చేస్తున్న భక్తులు (ఇన్‌సెట్) ప్రత్యేక అలంకారంలో అమ్మవారు

కడప కల్చరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కడప నగరం బిల్టప్ సర్కిల్ సమీపంలో వెలసిన విజయదుర్గాదేవి సన్నిధిలో మంగళవారం రాహుకాల పూజలు ఘనంగా జరిగాయి. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 వరకు రాహుకాల పూజలు చేశారు. దీపాలు వెలిగించి పూజలు చేయడం వల్ల విజయదుర్గాదేవి తమ జీవితాలలో వెలుగులు నింపుతుందన్నారు. తమ కోర్కెలు త్వరితగతిన నెరవేరుతాయన్నారు. అందుకే దూర ప్రాంతాల నుంచి కూడా రాహుకాల దీపాలను వెలిగించే పూజకు వస్తున్నట్లు అర్చక స్వాములు తెలిపారు.









వెంకటేష్ స్పైన్ సెంటర్‌లో అరుదైన చికిత్స


అరుదైన ఆపరేషన్ చేస్తున్న డాక్టర్ వెంకటేష్

ప్రొద్దుటూరు డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మానవ శరీరంలో గుండె తరువాత అత్యంత కీలకమైన భాగం వెన్నముక. ఇందులో ఏదైనా సమస్య వస్తే దాన్ని ఓపెన్ చేసి ఆపరేషన్ చేయాలని చాలా మంది వైద్యులు సూచిస్తారు.కానీ వెన్న ముకను ఓపెన్ చేయకుండా, ఆపరేషన్ కూడా చేయకుండా అరుదైన చికిత్స చేసి రోగిని కాపాడిన ఘటన ప్రొద్దుటూరు పట్టణంలోని వెంకటేష్ స్పైన్ సెంటర్‌లో జరిగింది. పెద్ద పెద్ద సిటీల్లోని పెద్ద పెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చేసే అరుదైన చికిత్సను ప్రొద్దుటూరు పట్టణంలో అందిస్తున్నారు వెంకటేష్ స్పైన్ సెంటర్ డాక్టర్ కదిరి వెంకటేష్.

వివరాల్లోకి వెళితే ప్రొద్దుటూరు పట్టణం నెహ్రూరోడ్డులోని వెంకటేష్ స్పైన్ సెంటర్‌లో అరుదైన చికిత్సను ప్రముఖ వెన్నముక శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ కదిరి వెంకటేష్ చేసినట్లు తెలిపారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ 75 సంవత్సరాలు కలిగిన వృద్ధుడు వెన్నపూసలో ఇన్‌ఫెక్షన్ సోకి తీవ్రంగా బాధపడుతూ వచ్చాడన్నారు. ఆయనకు వెన్నపూసలో వున్న ఇన్‌ఫెక్షన్‌ను ఆపరేషన్ లేకుండా చేయడానికి చిన్న హోల్‌పెట్టి మత్తు ఇంజక్షన్ కూడా ఇవ్వకుండా చీమును తీసి చికిత్స చేసినట్లు తెలిపారు. దీంతో ఆయన వెన్న పూసలోని ఇన్‌ఫెక్షన్ తగ్గి జబ్బు నయం అయిందని తెలిపారు. అలాగే మరో ముప్పైఏళ్ళ యువకుడు డిస్క్‌జారీ తీవ్ర ఇబ్బందులు పడుతూ వస్తే ఆయనకు బాడీకి మొత్తం మత్తు ఇంజక్షన్ ఇవ్వకుండా కేవలం వెన్న ముక భాగానికి మాత్రమే మత్తు ఇంజక్షన్ ఇచ్చి3.5సెంటీమీటర్ హోల్‌వేసి వెన్న ముకలోకి దెబ్బతిన్న డిస్క్‌ను తొలగించామన్నారు.దీంతో ఈ రెండు కేసుల్లో పేషంట్లకు వెన్నముకకు ఆపరేషన్ చేయకుండానే వారి జబ్బును నయం చేయగలిగామన్నారు.

3న మండల సర్వసభ్య సమావేశం


ఖాజీపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం జనవరి 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివిజసంపతి అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు హాజరుకావాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ వస్తున్నారని సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

రిమాండ్ ఖైదీల సమస్యలపై జడ్జి ఆరా

జమ్మలమడుగు, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు సబ్‌జైలును మంగళవారం సీనియర్ సివిల్‌జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎస్.బాబాఫకృద్దీన్ తనిఖీ చేశారు. ముందుగా ఆయన జమ్మలమడుగు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టును సందర్శించి అక్కడి నుంచి సబ్‌జైలును తనిఖీ చేశారు. జైలు ఆవరణలో రిమాండ్ ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జైలు పరిసరాలను, వంట గదులను, వసతి గదులను, టాయిలెట్లను, రిజిస్టర్లను పరిశీలించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నంబరు 15100పై ప్రచారం చేశారు. సమస్యలు ఉంటే నేరుగా ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ హర్షవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు భూతమాపురం సుబ్బారావు, లోక్ అదాలత్ సభ్యురాలు సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సీఐ డ్రైవర్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు

కొండాపురం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కొండాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో డ్రైవర్‌గా పనిచేస్తున్న రాయుడుపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. చౌటిపల్లె మహిళ తనను సీఐ డ్రైవర్ కొంతకాలంగా ఫోన్‌లో లైంగికంగా వేధిస్తున్నాడని ఎస్పీకి ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భర్త ఓంకార్ కూడా తనను వేధిస్తున్నాడని బాధిత మహిళ ఆరోపించింది. ఈ విషయం ప్రస్తుతం విచారణ జరుగుతున్నట్లు పోలీసులు చెప్పారు. ఈమెపై గతంలో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈమెపై కేసు ప్రస్తుతం విచారణలో ఉందన్నారు. కాగా డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు.



10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్

చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్: 90105 01122.

Ajc-224658

CHANGE OF SURNAME

Thaluru Penchalaiah s/o Thaluru Subbarayaudu, D.no: 4/34, U.Venkatampalli, Ramasamudram, Pullampeta (M), Annamayya District - 516107, do here change name to Taluri Penchalaiah (new name). Hence forth then now I may be called as Taluri Penchalaiah.

AJC-000

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

UTI MUTUAL FUND

ప్రియమైన స్నేహితులకు ఒక మంచి EQUITY పథకము మన ముందుకు వస్తున్నది. చిన్నారుల భవిష్యత్ దృష్ట్యా, వివాహాది శుభకార్యములకు, మంచి గృహము నిర్మించుటకు మరియు ఇతర అవసరములకు సామర్థ్యాన్ని బట్టి పథకము యొక్క ROM OD చదివి సలహా తీసుకొని పాన్, ఆధార్, ఫోటో, చెక్‌తో సంప్రదించి పెట్టుబడి పెడదాం AVS Chandra Reddy, M.Sc., M.Ed., AMFI, MFD, Kadapa, 98660 99827

Ajc-224575

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647

AJA- 224853

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

మిఠాయికి బూజు..!

తనిఖీ చేపట్టిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ● ల్యాబ్‌కు శాంపిల్స్


ల్యాబ్‌కు తరలించేందుకు సీజ్ చేసిన మిఠాయి ప్యాకెట్లు

ప్రొద్దుటూరు రూరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు శివారులోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న ఓ షాపింగ్‌మాల్‌లో కొనుగోలు చేసిన మిఠాయి (లాల్‌మైసూర్‌పాక్) ప్యాకెట్ బూజు పట్టిందని కొనుగోలుదారుడు ఆరోపించారు. పాడైన తినుబండారాలను అమ్ముతున్న విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత, రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ మహమ్మద్‌రఫి షాపింగ్‌మాల్‌లో తనిఖీ చేపట్టారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కడప వాసి శ్రీకాంత్, నరేంద్ర, మరికొందరు ప్రొద్దుటూరుకు వచ్చి షాపింగ్‌మాల్‌లో వస్తువులను కొనుగోలు చేశారు. నిత్యావసర వస్తువులు, పిల్లల అవసరార్థం లాల్‌మైసూర్‌పాక్‌ను కొనుగోలు చేసినట్లు చెప్పారు. స్టోర్ లోపల ప్యాక్‌ను ఓపెన్ చేసేందుకు ప్రయత్నించగా సిబ్బంది అభ్యంతరం చెప్పారని, దీంతో నగదును చెల్లించి బయటకు వచ్చి ప్యాకెట్ ఓపెన్ చేస్తే మిఠాయికి బూజు పట్టి ఉందని ఆరోపించారు. దీనిపై సిబ్బందిని ప్రశ్నించగా మేనేజర్ రావాలి, ఆయన సమాధానం చెబుతారు అంటూ విషయాన్ని దాటవేసి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని వివరించారు. కస్టమర్లకు కనీస మర్యాద ఇవ్వకుండా మాట్లాడారని వాపోయారు. విషయం తెలిసిన ప్రొద్దుటూరు ఇన్‌స్పెక్టర్ హరిత, రూరల్ ఎస్ఐ మహమ్మద్‌రఫీ మంగళవారం షాపింగ్‌మాల్‌లో తనిఖీ చేపట్టారు. ఎనిమిది మిఠాయిప్యాకెట్లను సీజ్ చేసి టెస్టింగ్ నిమిత్తం ల్యాబ్‌కు పంపించనున్నట్లు తెలిపారు.

వేడుకగా ఈశ్వరీదేవి గురుపూజోత్సవాలు

రూ.10లక్షలు విరాళం ఇచ్చిన టీడీపీ నేత కానాల మల్లికార్జునరెడ్డి


దాతను సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మంగారిమఠం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జగన్మాత ఈశ్వరీదేవి అమ్మవారి 235వ ఆరాధన గురుపూజా మహోత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. మూడోరోజు అమ్మవారు సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర దినం కావడంతో ఆలయ ప్రాంగణలో మఠాధిపతి వీరశివకుమార స్వాముల దంపతుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ చేపట్టారు. కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చనలో పాల్గొన్నారు.

మఠం అభివృద్ధికి రూ.10లక్షల విరాళం

డి.అగ్రహారం టీడీపీ మండల నేత కానాల మల్లికార్జునరెడ్డి ఈశ్వరిదేవి అమ్మవారి మఠం అభివృద్ధికి తన వంతు రూ.10లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, వెల్లటూరు సాంబశివారెడ్డి, రేకలకుంట శివయాదవ్, చిలమల నాగయ్య, చెన్నుపల్లి జయరామిరెడ్డి, పూజా శివాయాదవ్, మస్తాన్‌యాదవ్, గంగరాజుయాదవ్, మేకల సుధాకర్‌యాదవ్, మఠాధిపతి సంపత్ కుమార్ తదితర భక్తులు పాల్గొన్నారు.

పీఈటీ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి


మైలవరం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టుకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటసావిత్రి మంగళవారం తెలిపారు. ఈ పోస్టుకు బీపీఈడీ కలిగిన వారు అర్హులన్నారు.

2 నుంచి నైపుణ్య శిక్షణ

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2 నుంచి నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జింకా అశోక్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి విజయవినిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొర్రపాడు రోడ్డులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కస్టమర్ కేర్, ఎగ్జిక్యూటివ్, డొమెస్టిక్, నాన్ వాయిస్ కోర్సుపై ఉచిత శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8886297300 నంబరులో సంప్రదించాలన్నారు.










ప్రొద్దుటూరు..విద్యుత్తు వెలుగులలో గోకుల్‌నగర్‌లోని ఎస్పీజీ-2 చర్చి

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని చర్చిలను నిర్వాహకులు సుందరంగా అలంకరించారు. మైదుకూరు రోడ్డులోని ఎస్పీజీ-1 చర్చి, గోకుల్‌నగర్‌లోని ఎస్పీజీ-2 చర్చి, దొరసానిపల్లెలోని ఎస్పీజీ-3 చర్చి, జమ్మలమడుగు రోడ్డులోని ఆర్‌సీఎం చర్చి, రామేశ్వరంలోని సీఎస్ఐ చర్చి, వైఎంఆర్ కాలనీలోని గోల్డెన్ జూబ్లీ చర్చిలతోపాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. కొన్ని చర్చిలలో క్రిస్మస్‌ట్రీ, క్రీస్తు జన్మ వృత్తాంతం తెలిపే పశువుల పాక సెట్టింగ్‌లను ఏర్పాటు చేశారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనలతోపాటు ఆరాధనలు నిర్వహించనున్నారు.



బద్వేలుటౌన్..: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో క్రిస్మస్ సందడి మొదలైంది. క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ అయిన క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించేందుకు క్రైస్తవులు ఏర్పాటు చేసుకు న్నారు. ఇదే సమయంలో క్రిస్మస్ పర్వదినాన ప్రార్థనల కోసం ఆయా చర్చీలను విద్యుత్తు కాంతులతో ముస్తాబుచేశారు. అలాగే ఇళ్లల్లో ఏర్పాటు చేసుకునేందుకు క్రిస్మస్‌ట్రీలు, స్టార్స్ వంటి సామగ్రి విక్రయాలు జోరందుకుంటు న్నాయి. ఈ నెల 25న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని చర్చీలు సుందరంగా ముస్తాబయ్యాయి. పట్టణంలోని ఆర్సీఎం చర్చి, సీఎస్ఐ చర్చి, పునీత్ ఆంటోని దేవాలయం, బేతెస్త, హోసన్న, మార్థోమ, బ్లెస్సింగ్‌చర్చి, గాడ్‌మినిస్ట్రీస్ చర్చీలతోపాటు పోరుమామిళ్లలోని ఆర్సీఎం, సీఎస్ఐ, కరిమేలు ప్రార్థనాలయం, కలసపాడులోని పురాతన పరిశుద్ధ పరిపౌలు ఆలయాలను సుందరంగా అలంకరించారు. ఆయా మందిరాల ముందు క్రిస్మస్ ట్రీలను, స్టార్లను ఏర్పాటు చేసి, చర్చీల్లో రంగు రంగుల విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరిం చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో క్రిస్మస్‌శోభ సంతరించుకుంది.

జమ్మలమడుగు..: జమ్మలమడుగు మండలంలోని దానవులపాడు గ్రామంలో మంగళవారం రాత్రి క్రైస్తవులు చర్చి మతపెద్దలు సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు భూపేశ్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం దైవసేవకులను ఆయన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్‌సెల్ ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, బీరు సంతోష్, మద్దులేటి, చర్చి పెద్దలు, పాస్టర్లు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు.. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతం తెలిపే పశువుల పాక సెట్టింగ్, రంగు రంగుల విద్యుత్తు దీపాలతో అలంకరించిన ఎస్పీజీ-1 చర్చి



బద్వేలు...విద్యుత్తుదీపాలంకరణలో క్రిస్మస్‌ట్రీ, ముస్తాబైన ఆర్సీఎం చర్చి, మేరీమాత



ప్రొద్దుటూరు...రామేశ్వరంలోని సీఎస్ఐ చర్చి


జమ్మలమడుగు.. దానవులపాడు చర్చిలో కేక్ కట్‌చేస్తున్న భూపేశ్‌రెడ్డి

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram finance ltd Proddatur branch issues the following notice to the general public. My client intend to grant loan to **Sri Ponnavarapu Girivardhan Reddy** S/o Sri P Hussain Reddy residing at Dno:-3/36 Medidinne Ysr kadapa dist by mortgage. As such if anyone has any claims ,objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the regard. **SCHEDULE OF THE PROPERTIES** : YSR Dt. Jammalamadugu Sub dist ,Jammalamadugu Nagara Panchayat & Village Field, Residential vacant site Situated At Sy. No : 465 /B/3B, Block no: 20, Near by Dno-20/190 In Segment-2 Area Pedda Pasupula Road An Extent of 2.96 Cents or 143.38 Sq Yards with in the following **Boundaries** :EAST:HOUSE OF ANANDARAO, WEST :SITE OF M.GURIVI REDDY, NORTH : SITE OF THATHIREDDY LAKSHMIDEVAMMA, SOUTH : SITE OF THATHIREDDY LAKSHMIDEVAMMA

G. PARAMESWARA KUMAR
ADVOCATE, PRODDATUR





విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలి


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలని డీఈవో మీనాక్షి పేర్కొన్నారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఎన్వీ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు జిల్లావ్యాప్తంగా 180 పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో జడ్పీ గర్ల్స్ హైస్కూలు (జమ్మలమడుగు) విద్యార్థి జ్యోతిర్మయి 87 మార్కులతో మొదటిస్థానం సాధించగా వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూలు (ప్రొద్దుటూరు)విద్యార్థి దివ్యశ్రీ 84 మార్కులతో ద్వితీయస్థానం సాధించింది. ఎస్‌పీసీఎస్ రామేశ రం మున్సిపల్ హైస్కూలు (ప్రొద్దుటూరు) విద్యార్థి సాదిక్ 77 మార్కులతో తృతీయస్థానం సాధించారు. మొదటి బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.4వేలు, తృతీయ బహుమతి రూ.3 వేలు అందజేశారు. అలాగే విద్యార్థులు వెంకటకాశీ విశ్వప్రసాద్, పురందేశ్వరి, లాస్య, జాషికా, స్పందన, చంద్రలేఖ, హారికలకు కన్సొలేషన్ బహుమతులను అందజేశారు. అనంతరం గణితఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గణిత ఫోరం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు అట్ల నరసింహారెడ్డి ,ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, గణిత ఫోరం నాయకుడు సూర్యనారాయణరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, అబ్దుల్‌కరీం, సంజీవరెడ్డి, శేషశర్మ, శైలజ, లక్ష్మీనరసమ్మ, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





జనసేన కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం


ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న జనసేన సుంకర శ్రీనివాస్

పోరుమామిళ్ల, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జనసేన కార్యకర్త రాళ్లపల్లె ప్రసాద్ కుటుంబాన్ని జనసేన,టీడీపీ అన్నివిధాలుగా ఆదుకుంటాయని జనసేన ఇన్‌చార్జి సుంకర శ్రీనివాస్, జిల్లా టీడీపీ నాయకుడు హరిప్రసాద్ అన్నారు. మంగళవారం పోరుమామిళ్లలో ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి అతని పార్థివదేహంపై జనసేన జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం కడపలో జరిగిన కాపు,బలిజ,తెలగ, ఒంటరి ఆత్మీయ సమావేశానికి ప్రసాద్ హాజరు కావడం జరిగిందన్నారు. బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో కుప్పకూలిపోయాడని కడప రిమ్స్‌కు తరలించి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించగా మృతి చెందడం బాధాకరమన్నారు. అతని కుటుంబ పరిస్థితి బాగా లేదని స్థానిక నాయకులు తెలిపారు. వారి బాధ్యతలు తీసుకుని అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వెంకటేశ్వర్లు, బస్వి రమేశ్, తుడిమెళ్ల మురళి, నాగార్జున, వెంకటసుబ్బయ్య శీలం శెట్టి లక్షుమయ్య, నగరి రమణయ్య, ఎక్కలూరి సిద్దు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..: ఆదివారం కడప నగరంలో మేడా కల్యాణమండపంలో జరిగిన బలిజ, కాపు ఆత్మీయ సమ్మేళనంలో పోరుమామిళ్లకు చెందిన జనసేన కార్యకర్త రాళ్లపల్లె ప్రసాద్ (40) బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా జనసేన నాయకుడు అతికారి క్రిష్ణ విచారం వ్యక్తం చేశారు. అలాగే మంగళవారం ఆయన అనుచరులతో రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రవిశంకర్, దేరంగుల శ్రీకాంత్, చంద్ర, చెన్నంశెట్టి సుబ్బరాయుడు, కుంకుల రమేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

చాపాడు, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రొద్దుటూరు-మైదుకూరు జాతీయ రహదారిలో నాగులపల్లె బస్టాపు ఆనుకుని పెట్రోలు బంకు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మురళి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మురళికి రెండు కాళ్లు విరిగిపోయాయి. కాగా మండలంలోని రాజుపాళెం గ్రామానికి చెందిన మురళి ప్రొద్దుటూరు నుంచి మోటారు సైకిల్‌పై ఇంటికి వస్తుండగా వెనుకవైపు నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. 108 వాహనంలో చికిత్స కోసం అతనిని ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.







ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
ప్రొద్దుటూరు - A.C.O.: 99854 11466
జమ్మలమడుగు - S.R.: 94404 72816
మైదుకూరు - S.R.: 91334 42886
బద్వేల్ - S.R.: 99666 83437
A.C.M. : 99854 11184